సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
24 మార్చి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా

# రాబోయేది మన ప్రభుత్వమే...



- 160 ప్లస్ ఎమ్మెల్యేలు, 24 ప్లస్ ఎంపీలు మన లక్ష్యం
- ఎన్‌డీఏతో పొత్తు తర్వాత ముస్లింలను భయపెడుతున్న వైసీపీ
- ముస్లింలకు టీడీపీ అండగా ఉంటుంది
- డ్రగ్స్ మాఫియా నీడలో ఏపీ
- డగ్స్ సరఫరాలో వైసీపీ నాయకుల హస్తం

వివరాలు 2లో

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** టీడీపీ - జనసేన - బీజేపీ మిత్రత్వంపై వైసీపీ అబద్ధపు ప్రచారం చేస్తుంది. ముస్లింలకు న్యాయం జరగదని, 4% రిజర్వేషన్ తీసేస్తారని వైసీపీ అబద్ధాలు చెబుతుంది. ఈ ఐదేళ్లలో నంద్యాలలో వేధింపులు తాళలేక మరణించిన సలాం కుటుంబ పరిస్థితి, ఇతర ముస్లింల మరణాలు, అఘాయిత్యాలపై స్పందించడం మాత్రం ఈ ప్రభుత్వానికి చేతకాదు. ఏ మాత్రం అనుమానం లేదు, 2024లో రాబోయేది మన ప్రభుత్వమే. 160 ం ఎమ్మెల్యేలు, 24ం ఎంపీ స్థానాలు మాత్రమే కాదు, కడప సీటు కూడా మనమే గెలవబోతున్నాం. త్వరలోనే 160 నియోజకవర్గాల్లో పర్యటన చేస్తాం.' అని టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడారు. చంద్రబాబు ఆధ్వర్యంలో విజయవాడలోని స్థానిక ఏ-1 కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటుచేసిన 'ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్ షాప్' కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ లో ఎన్ డీ ఏ కూటమి నాయకులు అయిన టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన పీ ఏ సీ చైర్మన్. నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర మీడియా కో - ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మనందరం కలిసి ఒక జట్టుగా,

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడండి



- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్
- 144 సమ్మర్ స్టోరేజీలు చర్యలు
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో మంచినీరు ఇబ్బంది లేకుండా సక్రమంగా సరఫరా జరిగేలా సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి మంచినీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాగర్జున సాగర్ కుడి కాల్వ, కృష్ణ వెస్టన్ డెల్టా కెనాల్స్‌కి నీటిని విడుదల చేసిన వెంటనే గ్రామీణ మిగతా 2లో...

## తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి



వివరాలు 2లో

## వైసీపీ నేతలపై ఎన్నికల సంఘానికి నరసరావుపేట ఎంపీ ఫిర్యాదు



వివరాలు 2లో...






(మొదటిపేజీ తరువాయి)

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడండి

ప్రాంతాల్లో ఉన్న 144 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గల్లో నీటి ఇబ్బంది ఉన్న 34 గ్రామాల్లో ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగిందన్నారు. గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థతో పాటు మంగళగిరి, పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం పనులకు నిర్దేశించిన విధంగా పనుల నిర్వహణ, వేతనాలు, పనిదినాలు కల్పించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్లు ఎస్ ఎస్ఈ సురేష్, సిపిఓ శేషశ్రీ,డ్వామా పీడీ ఉమాదేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాంసుందర్, యంటీయంసీ కమీషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

4

వైసీపీ నేతలపై ఎన్నికల సంఘానికి నరసరావుపేట ఎంపీ ఫిర్యాదు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విశాఖ డ్రగ్స్ వ్యవహారంపై వైసీపీ అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతాలో తన పేరుపై ట్వీట్ చేయడాన్ని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తప్పుబట్టారు. శనివారం సచివాలయానికి వచ్చిన ఆయన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి వైసీపీ నేతలపై ఫిర్యాదు చేశారు. విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో ఎలాంటి ఆధారాల్లేకుండా వైసీపీ ఆరోపణలు చేస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని అందుకు



సంబంధించిన ఆధారాలు సమర్పించారు. ఈ కేసులో సీబీఐ విచారణకొనసాగుతోందని, నిజనిర్ధరణ కాకుండానే తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి సంబంధం లేకపోయినా ఆరోపణలు చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు.

## తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, ఉపాధి హామీ అంశాలపై సమీక్షించారు. స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విసీలో పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లా ప్రగతి కలెక్టర్ సి ఎస్ కి వివరిస్తూ జిల్లాలో 73 లక్షల పని దినాల కల్పన లక్ష్యంకాగా, 72.07 లక్షల పని దినాలు కల్పించి 98.72 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు, సరాసరి ఒక్కో కుటుంబానికి 47.68 పని దినాలు కల్పించినట్లు, 17,428 కుటుంబాలకు వంద రోజుల పని దినాల కల్పన పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి చెరువులు నింపుటకు గ్రామాల నీటి అవసరాలు తీర్చుటకు వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ఈసారి 5000 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని, తద్వారా బంటుమిల్లి, కృత్తివెన్ను వంటి తాగునీటి ఎద్దడి గల మండలాల్లో కాలువ శివారు ప్రాంతాలకు కూడా నీరు చేరుతుందని సిఎస్ కు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాటర్ కన్జర్వేషన్, చెరువుల పునరుద్ధరణ పనులపై దృష్టి పెట్టాలన్నారు. అమృత్ సరోవర్ పథకం అమలు, ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని అవసరమైన ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరిలో చెరువులు నీటితో నింపినట్లు, ప్రస్తుతం తాగునీటి నీటిమట్టాలు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జీవి సూర్య నారాయణ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# రాబోయేది మన ప్రభుత్వమే...



(మొదటిపేజీ తరువాయి)

గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి. అన్ని రాజకీయ పార్టీల విధానాలు, అభ్యర్థుల ఎంపికలను పూర్తి చేశాం. మన అభ్యర్థులను ఎంపిక చేసినట్లుగానే, కూటమి ఇతర పార్టీలు కూడా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాయి. ఈసారి అధికారంలోకి రాకపోతే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని అందరికంటే తొలిగా పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. నా రాజకీయ చరిత్రలో అనేక ఎన్నికల్లో పొత్తులతో, పొత్తులు లేకుండా కూడా పోటీ చేశాం. ప్రస్తుత ఎన్నికల్లో పొత్తులో భాగంగా అందరికీ అవకాశం ఇవ్వలేకపోయాం. టీడీపీ, జనసేన నుంచి ఎందరో నాయకులు వైసీపీ అరాచకాలపై పోరాడారు, జైళ్లకు కూడా వెళ్లారు. తెనాలి నియోజకవర్గంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిపి రాష్ట్రంలో 31 మంది అభ్యర్థులకు సీట్లు ఇవ్వలేకపోయాం. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక చూస్తే మూడు పార్టీల అంకితభావం అర్థమవుతుంది. పెట్టిన అభ్యర్థి కచ్చితంగా గెలవాలి. ప్రజల్లో ఓటు వేయాలని ఉన్నా, ఓటు వేయించుకునే ప్రతిభ అభ్యర్థికి కూడా ఉండగలగాలి. సోషల్ రీ ఇంజనీరింగ్ జరగాలి. కొత్తగా పొలిటికల్ రీ ఇంజనీరింగ్ కూడా చేయాల్సి వస్తుంది. ప్రజల అంచనాలను అందుకోలేకపోతే ప్రయత్నాలు ముందుకు సాగవు. మంచి సేవాభావం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేస్తే మరో 5-6 సీట్లు ఎక్కువ దక్కుతాయ

**మార్పు...** 'విభిన్న వర్గాల్లో రాజకీయాల గురించి ఒక మార్పు వచ్చింది. అవి సినిమా, రాజకీయం, సేవా రంగం ఏవైనా కావచ్చు. డబ్బుల పరంగానే కాదు, సేవా పరంగానూ ప్రక్షాలన చేయాల్సిన అవసరం ఉంటుంది. విజయం కోసం నేను, మన మిత్రులు గానీ ఎక్కడా రాజీపడటంలేదు. ఈ ఎంపికకు పడ్డ పునాది రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడే నిర్ణయం కావాలి. తెలుగు కమ్యూనిటీని ప్రపంచంలోనే నెంబర్ వన్ కమ్యూనిటీగా నిలబెట్టే విధంగా మనందరం కలిసి పని చేయాలి.'

**వైసీపీ కట్టడి..** 'వైసీపీని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. డిజిటల్ కరెన్సీని ప్రోత్సహించాలి. నా రాజకీయ చరిత్రలో ఇలాంటి రాక్షసుడిని నేను చూడలేదు. తప్పుడు అబద్ధాలు చెబుతూ రాజకీయం చేసే సీఎం ను చూడలేదు. రాజకీయాలని వ్యాపారం చేసుకున్నారు. ప్రశ్నిస్తే పోలీసులను పంపి బెదిరించడం ఆ పార్టీ అలవాటు చేసుకుంది. ఎన్నికల వరకే బీజేపీతో పొత్తు అని, రాష్ట్ర అధ్యక్ష బీజేపీ పదవికి పురంధేశ్వరి రాజీనామా అని, పిఠాపురం టీడీపీ అభ్యర్థిని సస్పెండ్ చేశామని ఇలా ఎన్ని అబద్ధాలు చెప్పాలో, ఎన్ని మోసాలు చేయాలో అన్నీ చేస్తున్నారు.'

**డ్రగ్స్‌జి..** 'బ్రెజిల్ నుంచి 25 వేల టన్నుల డ్రగ్స్ వచ్చాయి. గతంలో ఆఫ్ఘనిస్తాన్ నుంచి కూడా డ్రగ్స్ వచ్చాయి. టీడీపీ కార్యాలయాలపై కూడా దాడులు చేశారు. మేము ఫిర్యాదులు చేస్తే.. మన ఫిర్యాదులు తీసుకోలేదు. మన సీసీ కెమెరాల్లో ఫుటేజ్ ఇచ్చి ఫిర్యాదు ఇచ్చినా, మన నాయకులపై కేసులు పెట్టిన ఘటనలు జరిగాయి. ఇన్ని ఏళ్ళలో ఈ సీఎం ఒక్కసారి కూడా డ్రగ్స్, మత్తు మందు పై రివ్యూ చేయలేదు. వైసీపీ పార్టీ వ్యక్తే ఈ డ్రగ్స్ వ్యవహారాల్లో కీలకంగా ఉన్నా కనీసం స్పందించడం లేదు. బ్రెజిల్ ప్రెసిడెంట్ తో కూడా వాళ్లకు సంబంధాలు ఉన్నాయా? మాఫియాతో ఉన్నాయా? డ్రగ్స్ మాఫియాను పెంచి పోషిస్తూ, నేరం మాత్రం మన పై మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయి.' అని చంద్రబాబునాయుడు మాట్లాడారు.

**నాదెండ్ల:** ఎన్నికలను డిస్టర్బ్ చేయడానికి ఈ వైసీపీ ఎన్ని సమస్యలు అయినా సృష్టిస్తుంది. మా పొత్తు కుదరకూడదని ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు చూసి ఆశ్చర్యపోయాను. ఇది చాలా బాధ్యతాయుతమైన సమావేశం. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వాలు తీసుకుని పని చేస్తున్న నాయకులను కలుపుకుని వెళ్ళండి. ఈ పొత్తును గౌరవించి, పరస్పరం సహకరించుకుంటూ ముందుకు వెళ్లగలిగితెనే మంచి ఫలితాలు సాధించగలుగుతాము. భౌతిక దాడులు కూడా ఈమధ్యన మా కార్యకర్తలపై ఈ వైసీపీ నాయకులు మొదలుపెట్టారు. ఈ ఎన్నికల్లో తగ్గాల్సి వచ్చినపుడు తగ్గుదాం, త్యాగాలు చేయాల్సి వచ్చినపుడు చేద్దాం.

**బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాకా సత్యనారాయణ :** ఈ ఎన్నికలు సజావుగా జరుగుతాయా? లేవా? అన్న అనుమానాలు రాగానే డీజీపీని కలిసి సమస్యను విన్నవించాం. లీగల్ సెల్ కమిటీతో కూడా విపులంగా చర్చించాం. దేశ రక్షణ కోసం బీజేపీ, రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, రాక్షస పాలన నుంచి ఏపీ విముక్తి కోసం జనసేన ఈ కూటమిలోకి వచ్చాయి. ప్రభుత్వ పథకాలు తొలగిస్తారని, ఒక అబద్ధపు ప్రచారాన్ని ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం అనేది చాలా కీలకం.

# ˘న్నవరం నియోజకవర్గ జనగర్జనతో టీడీపీ గెలుపు చూస్తాం

### టీడీపీ లోకి వలసల జోరు..వైసీపీ బేజారు

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, మార్చి 23, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలానికి చెందిన పలువురు ప్రముఖులు శనివారం యార్లగడ్డ సమక్షంలో టీడీపీలో చేరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే టీడీపీ తన అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావును ప్రకటించడంతో వారు ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. అదే సమయంలో నియోజకవర్గంలోని పలుప్రాంతాలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పెద్దసంఖ్యలో వైసీపీని వీడి టీడీపీలోకి వస్తున్నారు. ఈ క్రమంలో గన్నవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన షేక్ రఫీ, మాజీ ఎంపీటీసీ షేక్ ఫారూక్, ఎస్కే జగీన, జలసూత్రం నరసింహారావు, గన్నవరం ఉప సర్పంచి పాలడుగు నాని, కొత్తగూడెం గ్రామానికి చెందిన కొలుసు రాఘవులు, చిక్కవరం గ్రామానికి చెందిన చిట్టినేని జోజిబాబు, బీబీగూడెం గ్రామానికి చెందిన బుల్లయ్య, నల్లబాబు, గొల్లనపల్లి గ్రామానికి చెందిన కోటగిరి వరప్రసాద్, సూరంపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గొట్టిపుళ్ళ వీరబాబు, గొట్టిపుళ్ళ రఘునాథ్, సెగ్మెంట్-2 ఎంపీటీసీ బానవత్ నీలిమ, పూలపాక చిన్న బాబూరావు, గొట్టిపుళ్ళ శ్రీనాథ్, అన్ని గ్రామాల నాయకులతో పాటు కలిసి మరో 450 మందికి పైగా మహిళలు, యువకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో టీడీపీ తీర్థం పుచ్చుకోగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిత్యం భారీ చేరికలు ఉంటుండటంతో శ్రేణులు మరింత జోష్‌తో ముందుకు సాగుతుండగా వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. గత పక్షంరోజులుగా నియోజక వర్గంలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతం, ఏదో ఒక సామాజికవర్గం వారు వైసీపీని వీడి టీడీపీలో చేరుతూనే ఉన్నారు. దీంతో స్థానికంగా పార్టీకి అండగా ఉన్న నేతలను సమన్వయం చేసుకుంటూ కొత్తగా పార్టీలోకి వచ్చేవారిని యార్ల గడ్డ వెంకట్రావు ఆహ్వానిస్తున్నారు. గత పది రోజులుగా పరిశీలిస్తే ఒక్క చిలకలూరిపేట సభ జరిగిన రోజు మినహా నిత్యం పెద్దసంఖ్యలో టీడీపీలోకి వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలిచిన నాయకులు వైసీపీ ప్రభుత్వ పాలనపట్ల, స్థానిక వైసీపీ నాయకుల పనితీరు నచ్చక అసంతృప్తితో అధికంగా గన్నవరంలో టీడీపీలోకి వస్తున్నారు. శనివారం సాయంత్రం పెద్దసంఖ్యలో చేరికలు జరగ్గా యార్లగడ్డ సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. ఈ పరిణామాలతో తెలుగు తమ్ముళ్లు మరింత ఉత్సాహంతో ఉన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో జనగర్జనతో టీ.డి.పి, జనసేన, బి.జె.పి గెలుపు సాధిస్తామని, మూడు పార్టీల కార్యకర్తలు మరింత సమన్వయంతో పనిచేసి ప్రజలతో మమేకం కావాలని, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జాస్థి వెంకటేశ్వరరావు, బచ్చుల బోస్, జూపల్లి సురేష్, మండవ అన్వేష్, మోదుగుముడి సత్యనారాయణ, మేడెపల్లి రమ, కొమ్మరాజుసుధీర్, పడమట రంగారావు, పొట్లూరి బసవరావు, శొంఠి కిషోర్, జాస్తి శ్రీధర్, కొసరాజు సాయి, చీమలదండు రామకృష్ణ, షేక్ అబుల్యాజ్, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, బస్సే సరిత, తులిమిల్లి ఝాన్సీ, కొండేటి కొండ, బొర్రా శ్రీను, మాచినేని సుధీర్, జాస్తి మురళి, పరుచూరి నరేష్, బెజవాడ శ్రీను, ఈలప్రోలు రాంబాబు, గుగ్లోతు సక్కురాం, విజయరామారావు, పలగాని వేణు, యనమదల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివార్ల విగ్రహాలు ధ్వజస్తంభం ఊరేగింపు





**కంచికచర్ల మార్చి 23 మేజర్ న్యూస్ :** రామనామ స్మరణతో కంచికచర్ల పురవీధులు మారు మ్రోగాయి. శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మి దేవి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, జీవద్వజ,విమాన శిఖర రాజగోపుర ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 28వ తేదీ ఉదయం 9 గంటల 41 నిమిషానికి జరుగునున్నది. దీనిని పురస్కరించుకొని స్థానిక పురవీధుల్లో ధ్వజస్తంభం, స్వామి వార్ల విగ్రహాల ఊరేగింపు శనివారం జరిపారు. ఈ ఊరేగింపు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం నుండి జాతీయ రహదారి జుజ్జూర్ రోడ్డు గొట్టుముక్కల రోడ్డు మరికొన్ని అంతర్గత పురవీధులలో కనుల పండుగగా జరిగింది. భక్తులు రామనామ స్మరణతో విగ్రహాల ఊరేగింపులో తిరిగారు. మహిళల కోలాటం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ ఊరేగింపులో దారి పొడవునా స్వామివార్ల కు నీళ్ల బిందెలతో వారపోసి కొబ్బరికాయలు కొట్టారు. స్వామివారి విగ్రహాల, ధ్వజ ప్రతిష్ట మహోత్సవానికి 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశేష పూజలు హోమములు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా నాలుగు రోజులపాటు విశ్వక్సేన పూజా, పుణ్యాహ వాచనం, వికనస పతాకావిష్కరణ,సుదర్శన పూజ, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, నవకలిసే స్థాపన, అది వాసాంగ హోమం,మహా శాంతి హోమం, దశాంశ హోమములు, జలాధివాసం,అధివాసంగ హోమం నీరాజనం, తదితర పూజ కార్యక్రమాలు యజ్ఞ హోమములు జరుప తలపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా దేవాలయ కమిటీ వారు తెలిపారు. 28న స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి కృపా, కరుణ, కటాక్షములకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# మహిళల అభ్యున్నతికి టీడీపీ పథకాలు

**గన్నవరం, మార్చి 23, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడతాయని గన్నవరం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామంలో శనివారం సాయంత్రం ఆమె ఇంటింటికి తిరుగుతూ బాబు షిరిడి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మహాశక్తి ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఎవరు ఉన్నట్లు తెలిపారు ఇంటర్మీడియట్ పాస్ అయిన బాలికలకు కలలకు రెక్కల పథకం ద్వారా ఉన్నత చదువులకు ప్రభుత్వం హామీ తో బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం జనసేన బిజెపి బలపరిచిన టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ఓట్లు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు వెంకట నారాయణ ( పెద్ద బాబు) , కోనేరు సందీప్, వెంకట క్రిష్ణ, గోగం బాల కోటేశ్వరావు, పొదిలి లలిత, అనుమోలు విజయ, బొకినాలా రాజేంద్ర ప్రసాద్, వరికూటి కోటేశ్వరరావు, మువ్వా విజయ లక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పొదిలి దుర్గారావు, బీజేపీ అధ్యక్షులు కురుమద్దలీ ఫణి కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మలుపులు తిరుగుతున్న నందిగామ రాజకీయ చదరంగం

**నందిగామ, మార్చి 23, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలనే తపనలో ప్రతిపక్షం ఎత్తులకు పై ఎత్తులు వేసిన అధికార పార్టీఒక అడుగు ముందున్న మొండితోక సోదరులు, జగన్మోహనరావు మొండితోక అరుణ్ కుమార్ రాజకీయ చాణక్యులని మరోసారి నిరూపించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన 9వ వార్డు కౌన్సిలర్ వాణి కృపారావు మాజీ ఎంపీటీసీ పత్తిపాటి జయ రామారావు మరల 24 గంటలు తిరగకముందే వైకాపాతీర్థం పుచ్చుకొనేలా చేయడంలో సఫలీకృతులైన సోదరులు. ఒక్కరోజు కూడా తెలుగుదేశం పార్టీలో ఉండలేక పోయారు. పొలిటికల్ సైన్స్ లో పీజీ చేసిన అరుణ్ కుమార్ రాజకీయాల్లో ఏవిధంగా చక్రం వేసిన పాచిక పారింది, విషయం" బూమరాంగ్" అయ్యింది. ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ రాజకీయాలలో ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో దిట్ట అని మరోసారి నిరూపించుకున్నారు.

# ధాన్యం కొనుగోలు ఏప్రిల్ 16 వరకు కొనసాగించాలి

**గన్నవరం, మార్చి 23, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోళ్ళను ఏప్రిల్ 16 వరకు కొనసాగించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గన్నవరం మండలంలోని బుద్దవరం గ్రామం రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం బకాయిలు చెల్లించాలని రైతులు, కౌలుదా రులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా




రంగారావు మాట్లాడుతూ... జిల్లాలో ఇంకా ధాన్యం నూర్పుళ్ళు కొనసాగుతూనే ఉన్నాయని, అయితే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ఈ నెలాఖరుకు నిలిపివేస్తామని చెప్పిందని తెలిపారు. అదే జరిగితే నూరుపిండి చేసిన రైతులు ధాన్యం ఎవరికి అమ్ముకోవాలో తెలియని పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికే ఆర్.బి కేల ద్వారా రైస్ మిల్లులకు తోలిన ధాన్యం కు జనవరి 15 నుంచి ఇప్పటివరకు డబ్బులు పడలేదన్నారు. జిల్లాలో 312 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లుగా తెలిపారు. రైతులకు, కౌలుదారులకు సకాలంలో డబ్బులు రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కమిషన్ వ్యాపారులకు అమ్ముకోవడానికి వీలు లేకుండా నిబంధనలు పెట్టిన ప్రభుత్వం ధాన్యం తోలి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. మరోవైపు కృష్ణాజిల్లాలో ఇంకా నూర్పు ఇల్లు చేయని కుప్పలు చాలా ఉన్నాయని, అందులోని ధాన్యమును కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కోట్ల రూపాయలు బకాయిలు రైతులకు ఇవ్వకుండా నిలిపివేయడం సరికాదన్నారు. అధికారులను ప్రశ్నిస్తే ఇదిగో వస్తాయి అని చెప్తున్నారు కానీ ఆచరణలో డబ్బులు రావడం లేదన్నారు. రైతులు, కౌలుదారుల బాధలను పట్టించుకోని ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ...ప్రభుత్వానికి రైతుల పేదలు పట్టడం లేదన్నారు. అనేక విధేయ ప్రయాసలకు వచ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా మిల్లర్లు కోతలు పెడుతున్నారని చెప్పారు. రంగు మారిన ధాన్యం, తేమ శాతం పేరుతో బస్తాకు 100 రూపాయలు తగ్గించి ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతుల రెక్కల కష్టం మిల్లర్ల పాలవుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం సకాలంలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉన్నా ఇంతవరకు డబ్బులు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. రైతులు రోడ్డు మీదకు రాకముందే బకాయిలు చెల్లించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక రైతులు తాడిశెట్టి నాగేశ్వరావు, నక్కా ఆదినారాయణ, నక్కా వెంకటరామయ్య, దశరధరామ య్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ బి కే అధికారికి సమర్పించారు.

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

## పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో వడ్డీ రేట్లు ప్రస్తుత స్థాయిల నుండి రాబోయే కొద్ది నెలల్లో తగ్గుతాయని పలువురు మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కస్టమర్‌లకు ప్రస్తుత 7 శాతం వడ్డీ రేటు, యాన్యుటీ ప్రొడక్ట్‌లో తమ పెట్టుబడిని లాక్-ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. కాబట్టి ఇప్పుడు యాన్యుటీ ప్రోడక్ట్‌లో ఇన్వెస్ట్ చేయడం కస్టమర్‌లకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుంది? ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ యాన్యుటీ ఉత్పత్తులలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది. ఇది పదవీ విరమణ తర్వాత ఖచ్చితంగా, స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది. వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేయబడిన తరుణంలో మార్కెట్‌లో ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, ఈ ప్లాన్ యొక్క వేరియంట్ ఒక ప్రత్యేకమైన ఫీచర్‌ను అందిస్తుంది. ఇది చెల్లించిన అన్ని ప్రీమియంలకు 100 శాతం వాపసును అందిస్తుంది. ఇది జీవిత బీమా పరిశ్రమ యొక్క మొదటి ఉత్పత్తిగా నిలిచింది.

## ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం



**రెడ్డిగూడెం మార్చి 23 మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండలం కుధప గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణం లో శనివారం విజయవాడ వారి పిళ్ళ యార్ ఆయుర్వేద ఆసుపత్రి డా.జి.సత్య ప్రశాంత్, వారి బృందంచే, జంగా భగవాన్ రెడ్డి, శివ నాగులు దేవాలయ చైర్మన్ రాంబాబు ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం జరిగింది. డాక్టర్ సత్య ప్రశాంత్ మాట్లాడుతూ అందరూ పకృతిలో తయారైనటువంటి వన మూలికలసే తయారైనటువంటి ఆయిల్ మందులు తప్పనిసరిగా వాడాలి అన్నారు ప్రతి ఒక్కరు కూడా మజ్జిగ వేడి నీళ్లు ఖర్జూర ద్రాక్ష అంజుర బాదం మొదలగు పండ్లు కాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు ఆయుర్వేద మెడిసిన్ వాడిన వారు ఖచ్చితంగా 100 నుండి120 సంవత్సరాలు మానవుడు జీవిస్తారు అని అన్నారు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా కోరారు. ఈ శిబిరంలో 100 మందికి నాడి పరీక్ష చేసి ఉచితంగా మందులు ఇచ్చినారు ట్రీట్మెంట్ అవసరమైన వారికి మా హాస్పిటల్ విజయవాడ గాంధీ నగర్‌లో మోకాళ్ళ నొప్పులు తలనొప్పి తుంటి నొప్పి సయాటికా పక్షవాతము జ్ఞాపకశక్తి మానసిక వ్యాధి మైగ్రోన్ శిరో రోగములు బీపీ షుగర్ థైరాయిడ్ మా హాస్పిటల్‌లో యోగా అస్మా చేయించబడును స్త్రీలకు చిన్న పిల్లల సమస్యలు చూడబడును కిడ్నీలో రాళ్లు పిల్లలు లేని వారికి, సెక్స్ సమస్యల వ్యాధులకు ట్రీట్మెంట్ చేయబడును.

## ములకలమ్మ చెరువు అక్రమ తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు



**గన్నవరం, మార్చి 23, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం వీరపనేని గూడెం గ్రామంలో ఉన్న మొలకలమ్మ చెరువు లోని మట్టి అక్రమ తవ్వకాలపై ఆ గ్రామస్తులు శనివారం తాసిల్దార్ పవన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని కోరారు. గ్రామ సంపదను తరలించివేసి సొమ్ము చేసుకుంటున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమం వల్ల ములకలమ్మ చెరువులో పెద్ద పెద్ద గోతులు పెట్టారని ఈ గోతులులో పశువులు పడి చనిపోయే ప్రమాదం ఏర్పడిందని కాబట్టి వెంటనే అధికారులు చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాలు నిలిపి వేయించాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు ప్రతులను జిల్లా కలెక్టరుకు, గుడివాడ ఆర్డీవోకు పంపుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ప్రజలు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ కు, పంచాయతీ కార్యదర్శి బాపూజీకి అందజేశారు. టీడీపీ నాయకుడు ఆరుమల కృష్ణారెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొండేటి వెంకటేశ్వరరావు ఈ ఫిర్యాదును అధికారులకు అందించి గ్రామ సంపదను కాపాడాలని కోరారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న సింహాద్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు దూసుకుపోతున్నారు. శనివారం అవనిగడ్డ ప్రధాన వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. రెండవ వార్డులో ఇంటింటికీ తిరిగి బందరు పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావును అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరప త్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ ఎంపీపీ తుంగల సుమతీ దేవి అవనిగడ్డ,పులిగడ్డ సర్పంచ్ లు గొరుముచ్చు ఉమా, దాసరి విజయ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైఎస్ ఆర్సిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శి గాజుల జయ గోపాల్, రేపల్లె శ్రీనివాసరావు, చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి కోల్పోయిన లక్ష్మి సరితకు సహాయం




**మైలవరం, మేజర్ న్యూస్ :** అకస్మాత్తుగా కాలువిరిగి జీవనోపాధి కి ఇబ్బంది పడుతున్న లక్ష్మీ సరితకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం అందించారు. ఈ సందర్భంగా మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ మాట్లాడుతూ నేటికీ సమాజంలో ఆహారం కోసం పేద మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన సమస్యతీ రటం లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దారా మాధవి, లిల్లి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం




**మైలవరం, మేజర్ న్యూస్ :** పాత్రికేయ కుటుంబీకులుగా,దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది. సమాజంలో ప్రస్తుత జర్నలిస్ట్ లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మైలవరం శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైలవరం తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ రాజేశ్వరరావు కి అందజేశారు.తన ద్వారా జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు .అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్ట్ మిత్రులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీనాగప్రసాద్,కార్యవర్గ సభ్యులు పగడాల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు మైలవరం టైమ్స్ ఎడిటర్ మన్నే సాంబశివరావు, షేక్ జబ్బార్, బుద్దారపు వెంకట్రావు, వైవీ కృష్ణ ప్రసాద్,రాజారెడ్డి, యర్రంశెట్టి రామకృష్ణ, వైడీపీ రెడ్డి, కె.నరేష్, వంకా సాంబశివరావు,కోయ శివరామకృష్ణ, కేవీఎస్వీడీ ప్రసాద్, షేక్ సమీర్, ఎన్.శ్రీనివాస్,వై.నరేష్, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాలతో మచిలీపట్నం రూరల్ పరిధిలో పలు సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయాం అస్మి ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్, మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోన, పల్లె తుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామాలలో బందరు డి.ఎస్.పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ ఆధ్వ ర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చాణక్య, పద్మ, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు-2024 ను నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అలాగే గ్రామ పరిధిలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరిగిన వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకురావచ్చని వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంటుందని, నిష్పక్షపాత పారదర్శకమైన ఎన్నికల నిర్వహించడానికి ప్రజలందరూ సహకరించాలని ప్రజల్లో అవగాహన కల్పించారు.

# ఆశీర్వదించండి.. అందరివాడినై పనిచేస్తా..





**కృత్తివెన్ను మార్చి 23 మేజర్ న్యూస్ :** ఆశీర్వదించండి అందరివాడినై పనిచేస్తానని పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పాల రాము అభ్యర్థించారు. శనివారం నీలిపూడి పంచాయతీ పరిధిలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళుతూ ప్రజా ఆశీర్వాదం కావాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రాము కోరారు.

పార్టీ,కుల మత ప్రాంతలకు అతీ తంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారం చేస్తున్న ఉప్పాల రాముకు నీలిపూడి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఏ గృహానికి వెళ్లిన ఆదరిస్తాము అనే హామీ వస్తుండటంతో ఉప్పాల సంతోషం వ్యక్తం చేశారు. గెలిపించండి మీ రుణం తీర్చుకుంటాను అనే భరోసాను గ్రామ స్తులకు అందించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పలు శుభకార్యా లలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, మహిళా కన్వీనర్ జెన్నువుల రూన్సీ, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కూనసాని లక్ష్మోజీ, నాయకులు పాశం సుబ్రహ్మణ్యం, పాశం రాము, సుజాత, చిన్న, పిన్నింటి విశ్వేశ్వరరావు, పట్టపు నాని, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, శ్రీనివాసరావు, శేఖర్, చింత వడ్డికాసులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు

**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరం డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాటిస్తున్న అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను గుర్తిస్తూ కళాశాలకు ఐఎస్ఓ ధ్రువపత్రాలు ఇవ్వడం జరిగింది. కళాశాల నిర్వహణ వ్యవస్థ కు సంబంధించి ఐఎస్ఓ 21001బి2018, కళాశాలలో పర్యావరణ పరిరక్షణ వ్యవస్థ నిర్వహిస్తున్నందుకు ఐఎస్ఓ 14001:2015, విద్యుత్ శక్తి వనరులను పొదుపుగా నిర్వహిస్తున్నందుకు ఐఎస్ఓ 50001:2018,, నీటి వనరులు, వర్షపు నీరు పరిసరాల పరిశుభ్రతకు గాను గ్రీన్ అండ్ ఎన్విరాన్మెంట్ అవార్డును ప్రదానం చేశారు.కళాశాలలో ఐఎస్ఓ మేనేజ్మెంట్ ఆడిట్, గ్రీన్ ఆడిట్ నిర్వహించిన హెచ్వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ సంస్థ కళాశాలలో గల సదుపాయాలను క్యాంపస్ నిర్వహణలో పాటిస్తున్న ప్రమాణాలను ప్రశంసించింది.ఆ సంస్థ అధినేత ఎ.శివయ్య మాట్లాడుతూ డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలో ఉన్నత ప్రమాణాలను అందుకున్న కళాశాలలో ఒకటిగా కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి నిరంతరం సహాయం అందజేస్తున్న డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డికి, సిపిడిసి సభ్యులకు,కళాశాల క్యాంపస్ ను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలోనూ ఉన్నత ప్రమాణాలను సాధించడంలోనూ కృషి చేస్తున్న కళాశాల అధ్యాపకులకు,ఆఫీసు సిబ్బందికి, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.గత నాలుగు సంవత్సరాలుగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.





## లాలుపురం వాసులకు

# పొంచి ఉన్న తాగునీటి ముప్పు



### వేసవి రాకముందే అడుగంటుతున్న చెరువు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం వాసులకు తాగునీటి ఉప్పు పొంచి ఉంది. వేసవి రాకముందే తాగునీటి చెరువులో నీరు సగానికి పైగా తగ్గిపోవడం తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి చెరువుల చుట్టూ రెండు సాధారణ చెరువులు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఆ చెరువుల్లో నీటిని ఎందుకు పనికిరావు అనే సాకుతో రైతులు పోటా పోటీగా.. ఇష్టానుసారంగా పంట పొలాలకు ఇంజన్ ద్వారా మళ్లించుకున్నారు. గ్రామానికి చెందిన అధికారులు వ్యర్థాలు నీరే కదా అంటూ మిన్న కుండిపోయారు. వ్యర్థాల చెరువులో నీరు తగ్గటంతో... అంతే వేగంగా మంచినీటి చెరువుల్లో తాగునీరు తగ్గిపోవడం గమనార్హం. ప్రస్తుతం కృష్ణా బ్యారేజ్ లో కూడా నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయింది. రానున్న వేసవి కోసం తాగునీటి చెరువులకు సైతం నీరు వదిలే సూచనలు కనిపించడం లేదు. వచ్చే ఏప్రిల్, మే, జూన్, జూలై నాలుగు నెలల పాటు ప్రస్తుతం ఉన్న నీటిని సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఏదో నలుగురు అయిదుగురు రైతుల కోసం ఉన్న నీటిని కాజేసుకుంటే రేపు లాలుపురం గ్రామ ప్రజలు తాగునీటి కష్టాలను ప్రత్యక్షంగా చూడాల్సి వస్తుంది. గ్రామంలో సుమారు ఎనిమిది వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. ఆరోజు ప్రజలకు గ్రామంలో పెద్దలు, అధికారులు ఏమని సమాధానం చెప్తారు..? ఇప్పటికైనా అధికారులు, నేతలు పంట పొలాలకు నీటి మళ్లింపు అంశాన్ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంట పొలాలకు ఇంజన్ల ద్వారా నీరు పంపిణీ నిలిపివేసినట్లు గ్రామ కార్యదర్శి మీనాక్షి తెలిపారు.



### మీడియా కమిషన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, మీడియా సంస్థలపై దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా ఏపీయు డబ్ల్యూజే అధ్యక్షులు ఎస్ఎన్ మీరా కోరారు. శనివారం తెనాలిలో ఐజెయు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల కోర్కెల దినోత్సవంలో భాగంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న మీడియా కమిషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల న్యాయం చేయాలని, అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టు సమస్యలను రానున్న ఏన్నికలలో రాజకీయ పార్టీలుతమ మ్యానిఫెస్టోలో పెట్టాలని వినతిపత్రాన్ని స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు ఓ.మార్కండేయులు,బిఎల్ నారాయణ, జిల్లా ఏపియుడబ్ల్యూజె ఉపాధ్యక్షులు చొప్పరసుధాకర్,ఎలక్ట్రానిక్ మీడియా గుంటూరు జిల్లా అధ్యక్షులు కె.సునీల్ సందీప్,ఏపీయుడబ్ల్యూజే నాయకులు బొల్లిముంత కృష్ణ మాస్టర్, బి.మురళి,రాష్ట్ర వార్త ఎడిటర్ కె.రమేష్ కుమార్,బి సుధాకర్, కృష్ణ, దేవయ్య,శరత్ చిన్నరాజా,ప్రదీప్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



### శిక్షల శాతం పెరిగేలా పీపీలు కృషి చేయాలి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా కోర్టులలో శిక్షల శాతం పెరిగే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీ కోరారు. శనివారం గుంటూరు నగరంలో ఉమ్మడి గుంటూరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ), అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల (ఏపీపీ) సమావేశంలో ముఖ్య అతిధిగా ఎస్పీ పాల్గొన్నారు. అనంతరం ఎస్పీని పీపీలు ఘనంగా సత్కరించారు. న్యాయశాఖకు చట్టంలోని ప్రతి ఒక్క సెక్షన్ గురించి పూర్తి అవగాహన ఉంటుందన్నారు. ఇరువురు సమన్వయంతో పని చేస్తూ వారి సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు వెళితే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని గుంటూరు జిల్లాలో పని చేస్తున్న పి.పి లు, అసిస్టెంట్ పి.పి. ప్రాసిక్యూషన్ జిల్లా ఎస్పీకి తెలిపారు. బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ అధికారుల న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేయడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉంటామని సమావేశం కు హాజరైన డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మధుసూదనరావు ఇతర పి.పి, ఎ.పి.పిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వర్ణలతకు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

### ప్రదానం చేసిన కార్డ్స్ సంస్థల చైర్మన్ స్వర్ణలతదేవి

**తెనాలి,మేజర్ న్యూస్:** రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన డాక్టర్ కోట స్వర్ణలతకు గుంటూరులోని సంతోష్ నగర్ కార్డ్స్ కళాశాల ఆవరణలో డాక్టర్ రంజన్ బాబు అండ్ స్వర్ణలత దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ స్వర్ణలతదేవి ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును శనివారం ప్రదానం చేశారు. ఉన్నత ఆశయాలతో కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీలో విద్య నభ్యసించి,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి, ఉపాధ్యాయురాలిగా, అధ్యాపకురాలిగా, పరిశోధకురాలిగా పలు పురస్కారాలు పొందారని తెలిపారు. ఆర్.వి నికేతన్ విద్యాసంస్థలు హైదరాబాదు నుండి 2008వ సంవత్సరంలో ఎఫెక్టివ్ టీచర్ అవార్డును, వికాస్ ఎద్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ వారు 2013వ సంవత్సరంలో ఉత్తమ టీచర్ అవార్డును,2020వ సంవత్సరంలో జిఈపిఆర్ఏ న్యూఢిల్లీ




ద్వారా భారతరత్న ఇందిరాగాంధీ గోల్డ్ మెడల్ అవార్డును,జిఈపిఆర్ఏ న్యూఢిల్లీ ద్వారా 2021వ సంవత్సరంలో మదర్ దెరిస్సా గోల్డ్ మెడల్ అవార్డును,2023వ సంవత్సరంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్డి)ని అందుకున్నారని గుర్తుచేశారు. అవార్డు అందుకున్న స్వర్ణలతను గ్రామంలోని పలువురు అభినందించారు.

### గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు మణిపురం బ్రిడ్జి దగ్గర గంజాయి విక్రయిస్తున్న నల్లచెరువు 0 లైనుకు చెందిన దశరథ రామిరెడ్డి అనే యువకుడ్ని శనివారం కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి మూడు కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ అన్వర్ భాషా తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఇతను పోలీసులకు దొరికినట్లు సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన సెక్టార్ ఎస్సై తరంగిణి, ఏఎస్ఐ ఆంటోనీ, హెడ్ కానిస్టేబుళ్లు రవి, కోటేశ్వరరావు, కానిస్టేబుల్ కోటేశ్వర రావులను ఏ ఎస్ పి నాచిక్కెట్ షేల్ కే అభినందించారు.

## టిట్కో ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### టీడీపీ నాయకుల డిమాండ్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని టిట్కో ఇళ్లలో నివసిస్తున్న పేదల సమస్యలను పరిష్కరించమని కోరుతూ తెలుగుదేశం-జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ఎన్టీఆర్ నగర్ లో పొన్నూరు పట్టణ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు సొంత గృహాలు కల్పించాలన్న సదుద్దేశంతో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉన్నప్పుడు 2368 మందికి టిట్కో గృహములు నిర్మాణం చేపట్టి దాదాపుగా 85% పనులు పూర్తి చేసినారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మిగిలిన కొద్ది పాటి పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించకుండా ఇప్పటికీ మేనమేషాలు లెక్కిస్తుంది. గత కొద్దిరోజుల నుండి టిట్కో గృహ సముదాయంలో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మెయిన్ రోడ్ నుండి టిట్కో గృహములకు వెళ్లే దారిలో వీధి దీపాలు లేక రాత్రిపూట రాకపోకలు కొనసాగించుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి దీపాలు లేకపోవడం వలన దొంగతనాలు జరుగుతున్నాయి, ఆకతాయిలు మద్యం సేవించి గొడవలు పడుతూ టిట్కో గృహంలో నివసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సదరు పై విషయముల గురించి గతంలో కూడా తమ దృష్టికి తీసుకువచ్చిన ఇంతవరకు సమస్యలకు పరిష్కారం చూపలేదు త్వరగా వారి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ షేక్ నయీమ్ కు వినతి పత్రం ఇచ్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ ఖాన్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, షేక్ బాజీ సాహెబ్ షేక్ బాబ్జి, అనిశెట్టి వీరబాబు, యరసాని శ్రీరామ మూర్తి, తానికొండ దుర్గయ్య, తానికొండ సాయికుమార్, పిన్నమనేని కోటేశ్వరరావు, షేక్ శిలార్ భాష, దేశంశెట్టి సూర్య, యన్నం నాయుడు, యరసాని నాగభూషణం, వైజయంతి గోపి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### కారులో వచ్చాడు.. దోచుకు వెళ్లాడు...

#### రూ.16 లక్షల ఆభరణాలు మాయం

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీనివాసరావుపేట 9వ లైన్ అపార్ట్మెంట్లో భారీ చోరీ జరిగింది. అగంతకుడు దర్జాగా... కారులో వచ్చి బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్ళాడు. పట్టపగలు చోరీ జరగటంతో గుంటూరు నగర వాసులు కలవరపాటుకు గురవుతున్నారు. పోలీసుల కథనం ప్రకారం... 9వ లైన్ కు చెందిన మందపాటి సరళ ఎన్.ఆర్. ఎల్, క్లాసిక్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. ఈనెల 22న ఉద్యోగరీత్యా ఇంటికి తాళం వేసి తెనాలి వెళ్లారు. సాయంత్రం వచ్చి చూడగా తలుపులు పగలగొట్టబడి ఉన్నాయి. వెంటనే ఆమె నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విస్తు పోయారు. అగంతకుడు దర్జాగా కారులో వచ్చి... లిఫ్ట్ లో అపార్ట్మెంట్ పై బ్లాక్ లోకి వెళ్లి చోరీకి తెగబడినట్లు గుర్తించారు. సుమారు రూ.16 లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరించుకుపోయాడు. సంఘటనపై నగరం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. అగంతకున్ని గుర్తించి త్వరలో పట్టుకుంటామని వెస్ట్ డి.ఎస్.పి మహేష్ తెలిపారు.

# ఏఎన్‌యు ఇన్నోవేషన్ హబ్‌కు రూ.2కోట్లు ప్రకటించిన తులసి సీడ్స్ అధినేత

## తులసీ రామచంద్ర ప్రభుకు ఏ ఎన్ యు విశిష్ట ప్రతిభ పురస్కారం ప్రధానం




**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నూతనంగా ప్రారంభించనున్న ఇన్నోవేషన్ హబ్ కు గుంటూరుకు చెందిన తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు రూ. 2కోట్లు భూరి విరాళం ప్రకటించారు. విశ్వవిద్యాలయం తులసి రామచంద్ర ప్రభు కు శనివారం విశిష్ట ప్రతిభ పురస్కార్ ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీత తులసి రామచంద్ర ప్రభు మోటివేషనల్ టాక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పట్ల అభిమానంతో తన సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహకాలు తనను ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహించేవిగా ఉన్నాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ పర్యవేక్షణలో అభివృద్ధి చెందుతుందని,కార్పొరేట్ విశ్వవిద్యాలయ స్థాయికి ఏఎన్‌యూను తీసుకెళ్లారని కితాబిచ్చారు. విశ్వవిద్యాలయం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇన్నోవేషన్ హబ్ కు తులసి సంస్థల నుంచి రెండు కోట్ల రూపాయలను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. నాకు నూతన ఆవిష్కరణలు అంటే ఎంతో ఇష్టమని దాని పట్ల ముద్దిడినై వర్సిటీకి ఆర్థిక సహకారం అందిస్తానని పేర్కొన్నారు. చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానని 16 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించటానికి లేని సమయంలో సమాజం నాకు తోడ్పాటు అందించింది అన్నారు. తాను ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి ఇచ్చేందుకు నిర్ణయించుకున్నానని అందులో భాగంగా ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలు ఉపకార వేతనాల కింద ఖర్చు చేశానని వెల్లడించారు. విద్యార్థులు ఏదైనా నూతన ఆవిష్కరణలు చేసేటట్లయితే పోటీలేని అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. మోసపోయిన రైతుగా తులసి సీడ్స్ ప్రారంభించామని, నాణ్యమైన విత్తనాలతో ప్రజల్లో ఒక గుర్తింపు తెచ్చుకొని సంస్థ ఎదుగుదలకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. వీసి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ చాలావరకు పారిశ్రామికవేత్తలు వ్యాపారాత్మక ధోరణిని అవలంబిస్తుంటారని కానీ తులసీ రామచంద్ర ప్రభు మాత్రం సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా విద్యార్థుల చదువుకు ఉపకార వేతనాల ద్వారా ఆర్థిక సహకారం అందించడం అభినందనీయ మని కొనియాడారు. గుంటూరు జిల్లా వాసిగా తులసి రామచంద్ర ప్రభు చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపో తాయని పేర్కొన్నారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల వారిని విశ్వవిద్యాలయం విశిష్ట ప్రతిభ పురస్కారం తో సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శం గా తీసుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. సిద్దయ్య,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య పి. సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి,ఆచార్య గంగాధర్ రావు,ఆచార్య ప్రమీలరాణి అధికారులు పాల్గొన్నారు.

**అలరించిన ప్రదర్శనలు..**

ప్రతిభ పురస్కార వేడుక కార్యక్రమం ప్రారంభానికి ముందు వర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది తులసి సీడ్స్ ప్రారంభం తులసి సీడ్స్ ఎదుగుదల తులసి రామచంద్ర ప్రభు జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన సాంస్కృతిక విభాగం విద్యార్థులను వీసీ రాజశేఖర్ తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు అభినందించారు.

## బెట్టింగు నిర్వహించే ప్రాంతాల్లో పోలీసులు నిఘా

### తెనాలి వన్ టౌన్ సిఐ దశరథరామయ్య



**తెనాలి, మేజర్ న్యూస్ :** క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని వన్ టౌన్ సిఐ దశరథరామయ్య పేర్కొన్నారు. ఐపిఎల్ ప్రారంభమైన సందర్భంగా సిఐ దశరథరామయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దృష్టంతా ఎన్నికలవైపు ఉంటుందని అనుకోవద్దని బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అంతేకాకుండా బెట్టింగ్ నిర్వహించే అనుమానిత ప్రాంతాలలో కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని కోరారు. బెట్టింగ్ కూడా అత్యంత ప్రమాదకరం వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 631 మంది విద్యార్థులకు 17 గైహాజరు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 10 వ తరగతి పరీక్షలకు శనివారం 631 మంది విద్యార్థులకు గానూ 17 మంది గైహాజరయ్యారు. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య స్కూల్, ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్స్‌లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. శనివారం పరీక్షలు జరుగుతున్న ఫిజికల్ సైన్స్ (పిఎస్) పేపర్‌కు మొత్తం 631 మంది విద్యార్థులకు గానూ 17 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులకు గానూ 227 మంది హాజరై ముగ్గురు గైహాజరు కాగా, శ్రీ చైతన్య స్కూల్189 మంది విద్యార్థులకు గానూ 186 మంది హాజరుకాగా, ముగ్గురు గైహాజరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 212 మంది విద్యార్థులకు గానూ 201 మంది విద్యార్థులు హాజరై 11 మంది గైహాజరైయ్యారు.

# భగత్ సింగ్ ఆశయసాధన కోసం యువత పోరాడాలి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** యువత కలలుగన్న సమసమాజం కోసం అహర్నిశలు శ్రమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు పేర్కొన్నారు. స్థానిక ఆటో కార్మికులు శనివారం ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశమునకు ఎం.సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచి దేశాన్ని సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడి అమరులైన వారిలో చంద్రశేఖర్ ఆజాద్ ఆస్ఫతుల్లా ఖాన్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు ముఖ్యులని అన్నారు. భగత్ సింగ్ తన పిన తండ్రి అయిన అజిత్ సింగ్ యొక్క స్వాతంత్ర పోరాట పటిమ ప్రభావము భగత్ సింగ్ పై పడి చిన్నతనం నుండే దేశభక్తి పోరాటాల వైపు ఆయన దృష్టి మళ్లిందని అన్నారు. 1919 ఏప్రియల్ 13 తేదీన జలియన్ వాలా బాగ్ లో రౌలత్ చట్టానికి వ్యతిరేకముగా సమావేశానికి 20వేల మంది హాజరై శాంతియుతంగా సభ జరుపు తున్న సమయంలో జనరల్ డయ్యర్ విచక్షణ రహితంగా కాల్పులు జరిపిలో వలన వందలాది మరణించడమే గాక అనేకమంది గాయాల పాలయ్యారని అన్నారు. అప్పటికి 12 సంవత్సరాలు ఉన్న భగత్ సింగ్ జలియన్వాలా బాగ్ లో రక్తంతో తడిసిన మట్టిని చేతపట్టి ఈ ధారణ మారణకాండ బాధ్యులైన జనరల్ డయ్యర్ ను హతమారుస్తానని పతన బూనటం జరిగింది. అప్పటినుండి దేశంలోని అనేకమంది యువతలను స్వతంత్ర పోరాటంలో పాల్గొనేలా చేసి అప్పటికే చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో ఏర్పడిన హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ తో కలిసి పని చేయడం అనేక మందిని పోరాట మార్గానికి తీసుకొచ్చి హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ను హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ గా మార్చడం జరిగింది. సంపూర్ణ స్వాతంత్రం కావాలి వలస పాలన పోవాలంటూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు అసెంబ్లీలో పొగ బాంబును విసిరి నినాదాలు చేస్తూ పట్టుబడ్డారన్నారు. బ్రిటిష్ వారు విచారణ జరిపి ముగ్గురికి ఉరిశిక్షను 1931 మార్చి 24న విధించారు. కానీ వారి ఉరిశిక్షను యావ జీవ శిక్షగా మార్చాలని దేశ ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమిస్తున్న తరుణంలో ఆ ఉద్యమానికి భయపడిన బ్రిటిష్ వారు ఒక రోజు ముందే 1931 మార్చి 23న భగత్ సింగ్ రాజ్ గురు సుఖచేవులను ఉరి తీయడం జరిగిందన్నారు. వారి ఆశయ సాధన కోసం యువకులు కార్మికులు అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రత్నబాబు, పి సుబ్బయ్య,మిక్కిలి బాబురావు, శ్రీను, నాగాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు జి ఏడుకొండలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌లాంటి విప్లవ వీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం



**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** మనదేశాన్ని దురాక్రమణ చేసి 200 సంవత్సరాలు దేశ సంపదను కొల్లగొట్టి, భారతదేశాన్ని బానిస దేశంగా పేద దేశంగా మార్చిన బ్రిటిష్ సామ్రాజ్య వాదులను మనదేశాన్నుండి తరిమికొట్టేందుకు దీర్ఘకాలం మహధ-దంతో సాగినా స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవజాలు రగిలించి యువకులను కథనరంగంలోకి ఉరకలెత్తించి బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన విప్లవ జ్వాలలు సార్ధర్ భగత్‌సింగ్, రాజగురు సుఖ్‌దేవ్ లాంటి వీరుల త్యాగాల స్ఫూర్తితో మనదేశాన్ని రాజ్యాంగాన్ని లౌకిక ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందామని ఆంధ్రప్రదేశ్ రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రం అధ్యక్షులు , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు., విప్లవవీరుల భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవ ర్గంలో వివిధ కేంద్రంలో జరిగిన వర్ధంతి కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా పాల్గొని సీహెచ్ కోటేశ్వరరావు ప్రసంగించారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ సైనికులతో పోరాడి వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయి, సుభాష్ చంద్రబోస్, కర్తార్‌సింగ్, లాలాలజపతిరాయ్, చంద్రశేఖర్ ఆజాద్, తదితర సమరయోధుల త్యాగాలను కోటేశ్వరరావు వివరించి ఆ మహాయోధుల త్యాగాల స్ఫూర్తితో మత, కుల, ప్రాంతీయ, భాషోన్మాదాలను రెచ్చగొడ్తూ, రాజ్యాంగ విలువలను సమాధి చేసి మనుస్మృతిని పాలన పరంగా చేయాలని నియంతలకుట్రలు చేస్తూ మోడీ, అమిత్‌షాల సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వాని గద్దె దించి మన దేశాన్ని మన రాజ్యాంగాన్ని లౌకి ప్రజాస్వామ్యాన్ని సంరక్షించు కోవలసి బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీపీఐ మహిళా సమాఖ్య వ్యవసాయ కార్మిక సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటనగర్, శాయన్నపాలెం, రంగాపురం గ్రామాలలో ఈ వీరుల ఫోటోలను పూజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలకు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, ఆయా గ్రామాల నాయకులు అడపా సుబ్బారావు, మత్యాలు, ఎస్ కోటేశ్వరరావు, ఆంగోతు నాగు, బా ణవాతు పెదబాలునాయక్, రత్నకుమారి, మూర్తిలక్ష్మీ, నాయకత్వం వహించారు.

# న్యాయపోరాటాన్ని కొనసాగిస్తాను



**నందిగామ, మార్చి 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, కమ్మ సంఘం నాయకులు నర్వనేని మురళి పోలీసులు బెదిరిస్తున్నారని న్యా పోరాటం కోసం కోర్టుకు ఆశ్రయిస్తానని అన్నారు. పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ చందాపురం రోడ్లో ఒక 20 సెంట్ల స్థలమును ఇద్దరు వ్యక్తుల దగ్గర నుండి లీజు ఎగ్రిమెంట్ తీసుకొని ఉన్నాను. ది ఒకటి ఏడూ 2023 వ తారీఖున లీజ్ అగ్రిమెంట్ రాసుకొని ఉన్నాను. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిగామ వారిని ఇంజెక్షన్ కోరగా 18 ఏడు 2023 న పిటిషన్ ఫైల్ చేయగా 19 7 2023 న నాకు ఇంటీరియర్ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చి ఉన్నారు.నేను సూర్యదేవర పూర్ణయ్య అండ్ సూర్యదేవర చలమయ్య అండ్ రవిష ఇంకా కొంత మంది మీద ఇంజక్షన్ ఆర్ధర్ తీసుకొని ఉన్నాను అప్పటినుండి 15 4 2024 వరకు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నది చట్టపరమైన చర్యలు తీసుకోక పోగా ఈ 18 3 24న సాయంకాలం పూట చలమయ్య పూర్ణయ్య చలమయ్య భార్య మరల సైట్ వద్దకు వచ్చి మమ్మల్ని తిట్టి స్టేషన్ దగ్గరికి వెళ్లి వారు అనుభవిస్తున్న స్థలంలో నేను ఆక్యుపై కు వచ్చాను అని పోలీసువారికి నా మీద కంప్లైంట్ ఇచ్చి ఉన్నారు మరలా 20 3 24 న నందిగామ పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై వన్ పండు దొరగారు వారి కానిస్టేబుల్ గోపాల్ నుంచి నాకు ఫోన్ చేసి మీ మీద సూర్యదేవర చలమయ్య కంప్లైంట్ ఇచ్చాడు మీరు స్టేషన్ కు రండి అని బెదిరించారు. అదేంటంటే నేను 17 వ తారీకు సాయంకాలం కంప్లీట్ ఇచ్చిఉన్నాను మీకు ఇంతవరకు మీరు వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోక పోగా నన్ను స్టేషన్ కి రమ్మంటున్నారు అని అడిగి ఉన్నాను కానీ మీరు రావాల్సిందే రాకపోతే నీ మీద బైండోవర్ కేసు పెడతాను అని మమ్మల్ని కానిస్టేబుల్ గోపాల్ ఫోన్ ద్వారా నేను చాలా చేస్తాను అని గోపాల్ కానిస్టేబుల్ ఫోన్ ద్వారా బెదిరించి ఉన్నాడు అదే రోజు మేము సైట్లో వర్క్ చేసుకుంటూ ఉండగా సూర్యదేవర పూర్ణయ్య భార్య అలాగే గోనెల సాయి బలుసుపాడు వెంకటేశ్వరరావు అను కొంతమంది వ్యక్తులు వచ్చి నా సైట్లో కూర్చుని ఉన్నారు,అదే విషయం పండు దొరకి, 112 కు ఫోన్ చేసి కూడా చెప్పి ఉన్నాను కాని వారు కనీసం స్పందించలేదు. పోలీసులు మా మీద క్రిమినల్ కేసులు పెట్టి లోపల వేస్తా అని బెదిరిస్తున్నారు.స్టేషన్ కు రమ్మని పిలిస్తే మేము వెళ్లగా 145/2024 గా సెక్షన్ 107 గా మా మీద బైండోవర్ కేస్ పెడతామని మాకు నోటీస్ ఇచ్చారు. ఈ తేది వరకు నాపై ఎటువంటి కేసులు లేవని నాకు సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారు. పోలీస్ స్టేషన్ లో ఈ నెల 27 వ తేదీన మీరు బైండోవర్ అవ్వాలి అని నోటీస్ ఇచ్చారు.ఇప్పటికయినా పోలీస్ అధికారులు పూర్తిగా విచారించి కోర్టు ఉత్తర్వులను అమలు చేసి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నా ము.అధికార పార్టీ వారి వత్తిడి తో సాధారణ ఎన్నికల కోడ్ వచ్చినా మాకు న్యాయం చేయక పోగా బెదిరింపుల కు దిగడం కోర్టు ఉత్తర్వులను పట్టించుకోక పోవడం అయినా అందరూ అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను అన్నారు.

## ఆర్డీవో రవీందర్రావుకు జర్నలిస్టులు వినతి



**నందిగామ, మార్చి 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పాత్రికేయ కుటుంబీకులుగా, దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలిస్ట్ లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భగత్ సింగ్ వర్ధంతి సంధర్భంగా ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో రవీందర్రావుకు అందజేశారు. తన ద్వారా జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆర్డిఓ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర నాయకులు బి.రాజేష్ జనరల్ సెక్రెటరీ వెంకటరెడ్డి 10టీవీ రిపోర్టర్ పుల్లారావు ఆంధ్రప్రభ విలేకరి ఖుద్దూస్, నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ ఖాజా, జర్నలిస్ట్ మీరా హమీద్ పాత్రికేయులు రాజు మరి కొంతమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు



**గన్నవరం, మార్చి 23, మేజర్ న్యూస్ :** ఐపిఎల్ సందర్భంగా పలువురు బెట్టింగ్ రాజాలు బెట్టింగ్ నిర్వహిస్తారని ముందస్తుగా అత్కురు ఎస్సై పైడి బాబు స్పందించారు. ఈ సందర్భంగా శనివారం ఎస్సై పైడిబాబు మాట్లాడుతూ గతంలో బెట్టింగ్ నిర్వహిస్తూ పట్టుబడిన వారెవరైనా ఉంటే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అదేకాక బెట్టింగ్ నిర్వహిస్తారని అనుమానిత ప్రాంతాలలో కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## రైతు కార్మిక వ్యతిరేకి మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలి




**గన్నవరం, మేజర్ న్యూస్ :** రైతు కార్మిక వ్యతిరేకి మోది ప్రభుత్వాన్ని ఓడించాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య అన్నారు. శనివారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో సీపీఐ సిపియం రైతు సంఘాలు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు అధ్యక్షతన కామ్రేడ్ భగత్ సింగ్ రాజగురు,సుఖదేవ్ ల 93 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భారత దేశ విప్లవ వీర కిశోరాలు కామ్రేడ్స్ సర్దార్ భగత్ సింగ్, రాజగురు సుఖదేవీలు అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనలేని పార్టీలు ఆరోజులులో పోరాటాలు చేసాం అని చెప్పుకోవటం విడ్డురంగా ఉందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం రైతు కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు నల్లచట్టలు తీసుకొచ్చింది అన్నారు. రైతులు పంట గిట్టుబాటు ధర కల్పించాలని పోరాటం చేస్తే 780 మంది రైతులను చనిపోయారని అన్నారు. ఎన్నికలు దగ్గర పడటంతో రైతులకు హామీ ఇచ్చిన మోడీ అమలు చేయలేదని విమర్శించారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే నే రైతు ఒడ్డునపడతారు అన్నారు. గిట్టుబాటు ధరలేక రైతు ఋణగ్రస్తుడుగా మారుతున్నారు. రైతులులకు రుణమాఫీ చెయ్యాలని, తక్కు వడ్డీకే రుణాలు ఇవ్వాలని డిమెండ్ చేశారు. రైతులకు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలనిసూచించారు. రైతులకు రుణ మాఫీ చేయాలని డిమెండ్ చేశారు. దోపిడీ దారులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ కార్పొరేట్ లకు రుణ మాఫీ చేసి రైతులకు రుణమాఫీపై కుంటు సాకులు చెపుతున్న మోడీ ప్రభుత్వం అని విమర్శించారు. గత పది సంవత్సరాలగా డీజిల్ పెట్రల్ పై ధరలు పెంచిన రైతులపై భారం మోపిందన్నారు. రైతు కార్మికుల వెతిరేకి మోదీ ని ఓడించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి భాలవర్ధనరావు మాట్లాడుతూ గత పదిసంత్సరాలుగా పేద మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపిన మోడీ ప్రభుత్వం అని విమర్శించారు. కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షులు వింత సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ అరాచక పాలన చేస్తున్నారని అన్నారు. సీబీఐని అడ్డు పెట్టుకొని ప్రతిపక్ష నాయకులను జైలు కు పంపాటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న మోడీ ప్రభు త్వం అన్నారు. దేశం లో అన్ని వర్గాలు బారాలు మోపి రామ జపం చేస్తున్న మోదీ అన్నారు. తొలుత కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం కాగడాలు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట ఉప అధ్యక్షులు మలినీడు యల్లమదారావు జిల్లా గౌరవ అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరవు, కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, శనగల సుబ్బారెడ్డి, గొంది శోభన చలపతిరావు, అవుటపల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిలికానాంధ్ర ఆలోచనలు అద్భుతం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అమెరికాలోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ ఆలోచనలు, అవిష్కరణలు విద్యార్థి లోకానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి పేర్కొన్నారు. శనివారం సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం జనరేటీవ్ ఏఐ తో విప్లవాత్మక మార్పులు – వెక్టర్ డేటాబేస్ పాత్ర అనే అంశం పై నిర్వహించిన వెబినార్ లో ప్రారంభోపన్యాసం చేశారు. తెలుగు రాష్ట్రాలలో ప్రభావం కోల్పోతున్న మాతృభాష కు అమెరికాలో ఆదరణ పొందేలా కృషి చేయడం గర్వించదగ్గ పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిన తరువాత తొలి అంకం ఈ వెబెనార్ అని పేర్కొన్నారు. ఒక కొత్త పదాన్ని కనుగొని వెక్టార్ డేటాబేస్ ద్వారా అభివృద్ధి చేయడం కొత్త పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ రాజు చామర్తి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ విశ్వవిద్యాలయం విద్యార్థులకు తగు రీతిలో సేవలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా భారత దేశం నుండి సంప్రదిస్తూన్న కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు ప్రత్యేక ప్రత్యేక ఆసక్తి తో తోడ్పాటును అందిస్తున్నామని చెప్పారు. ఈ వెబానార్ లో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సిలికానాంధ్ర కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డా ఎన్ వెంకట్, గుడివాడ తదితరులు పాల్గొన్నారు.

## 37 వ వారం కొనసాగిన అన్నసంతర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆద్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 37 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 37 వ శనివారం దివ్య చరణ్, సాకేత వివాహ సందర్భంగా వారి తాత యక్కటి పెదమస్తాన్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగల శ్రీను, అజయ్, కిరణ్‌లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.



## యాదవ సేవా సంఘం తరపున సన్మాన కార్యక్రమం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం గొడుగుపేటలో ఉన్న బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాజిల్లా మేకలు,గొర్రెలు పెంపక దార్ల సహకార సంఘానికి జిల్లా గౌరవ అధ్యక్షుడుగా పల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు) ను నియమించిన సందర్భంగా ఆయనకు బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఘన సన్మాన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో చినబాబు మాట్లాడుతూ సహకార సంఘం జిల్లా గౌరవఅధ్యక్షుడిగా అయిన సందర్భంగా చేసిన ఈ సన్మానానికి యాదవ మిత్రులకి యాదవ సేవా సంఘం సభ్యులకి యాదవ కులస్తులకు యాదవ ఆడపడుచులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొరిపర్తి రాము అధ్యక్షుడు, రాజు వెంకటేశ్వర యాదవ్( రామరాజు, లలిత కన్వర్షన్ హాల్), బొర్రా శ్రీనివాసరావు (శ్యామలగోల్డ్ అధినేత) డాక్టర్ ఎడి రమణయ్య (పసుసంవర్ధనశాఖ), గొరిపర్తి రాజశేఖర్ గోపాల( హెడ్మాస్టర్) ఆవుల ఆంజనేయ ప్రసాద్( టీచర్), ఆ రేపు లక్ష్మణరావు, దేవన బోయిన వెంకటకృష్ణ,బోయిన వెంకటేశ్వరరావు (పార్కు సూపర్డెంట్), సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున శని త్రయోదశి పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజశేఖర స్వామి వారి ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న నవగ్రహాలకు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. శనిత్రయోదశిని పురస్కరించుకుని శనీశ్వరస్వామికి శనివారం వైభవంగా త్రైలాభిషేకాలు, విశేష అర్చనలు, పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు పవన్ కుమార్ శర్మ, రాజశేఖర శర్మల ఆద్వర్యంలో పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు శని ధనాలు సమర్పించుకున్నారు. అలాగే శనికి సంబంధించిన జపాలను సైతం నిర్వహించగా శనీశ్వర స్వామికి నువ్వుల నూనెతో అభిషేకం, నల్ల నూవ్వులు, నల్ల బట్టలు సమర్పించుకున్నారు. సంవత్సరానికి 2 లేక 3 పర్యాయాలు వచ్చే శనిత్రయోదశిని పురస్కరించుకుని ఏలినాటి శనితో బాధపడుతున్న భక్తులు శనీశ్వరునికి పూజలు చేయడం వలన ఉపసమనం పొందవచ్చని అర్చకులు తెలిపారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్యశాల ధ్యేయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి నియోజకవర్గంలో ఒక వైద్యశాలను ఏర్పాటు చేయడమే తన యొక్క ధ్యేయం అని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ అన్నారు. శనివారం తన స్వగృహంలో అవనిగడ్డ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. జరగనున్న ఎన్నికల్లో తాను విజయం సాధించినట్లయితే నియోజకవర్గాల వారిగా అభివృద్ధి నిమిత్తం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తానన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే సూచనల మేరకు బందరులో కళాశాల ఏర్పాటు చేశారని అందుకు పేర్ని నాని కృషి ఎందో ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అవినీతి ముద్ర పడిన పార్టీలో ప్రవేశించడం ఏమిటి అని విలేకరులు ప్రశ్నించగా, అవినీతి లేని పార్టీ ఏదో చెప్పండి అని చంద్రశేఖర్ ఎదురు ప్రశ్నించారు. అలాగే సంపూర్ణ మద్యం నిషేదం అవసరం అని ప్రజల్లో చైతన్యం వస్తే నిషేదం అమలు చేయవచ్చన్నారు. ఉదాహరణకు అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి మండలం అన్నవరం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుంటే అన్ని గ్రామాల్లో నిషేదం సాధ్యపడుతుందన్నారు. ఎన్నికల సహకారంతో అన్నీ వర్గాలను, అందరి శాసనసభ్యులను కలుపుకుపోవడం ద్వారా విజయం సాధించగలను అనే ధీమాను సింహాద్రి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం ఇకపై ఉచిత విద్య, వైద్యాలపై దృష్టి సారించగలదని అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు.

మచిలీపట్నం నియోజకవర్గంలో అత్యంత సముద్ర నదీ తీర ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ పేదలకు అత్యవసరమైన వైద్య సేవలు మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళకుండా మచిలీపట్నంలోని మెడికల్ కళాశాలలో అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. పేదలకు సరైన విద్య, వైద్య అవకాశాలు కల్పించడం జీవన ప్రమాణాలు పెంచడం, మాతశిశు మరణాలు తగ్గించడం, గర్భస్థ శిశు మరణాలు తగ్గడం, పౌష్టికాహార లోపాన్ని అధిగమించడమే నిజమైన అభివృద్ధికి సరైన కొలమానాలని డాక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థికంగా పరిపుష్టి సాధించారన్నారు. అభివృద్ధి అంటే ఎంతైన భవనాలు కాదని, పేదల జీవితాల్లో మార్పు రావడమే నిజమైన అభివృద్ధి ని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చంద్రశేఖర్ తనయుడు సింహాద్రి రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో టిట్కో ఇళ్ల వాసులు





**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని నిడుబ్రోలు ఎన్టీఆర్ నగర్‌లో టిడ్కో అపార్ట్మెంట్స్ దగ్గర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కార్నర్ సమావేశంలో శనివారం పాల్గొనడం జరిగింది. అక్కడ కలిసిన అపార్ట్మెంట్ వాసులు వారం రోజులుగా మంచినీరు రావడం లేదని ప్రక్క చేలలో మురుగు నీరు తెచ్చుకొని వాడుతున్నామని మంచినీటి డబ్బా రోజుకి 110 రూపాయలు పెట్టి కొనుకుంటున్నామని, వీధి లైట్లు లేకపోవడం మూలాన రాత్రిపూట ఆడపిల్లలు రావాలంటే భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట కాలనీకి వచ్చే మధ్య దారిలో రాత్రిపూట మద్యం ప్రియులు మద్యం తాగుతూ వచ్చే పోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పట్టపగలే పనులకు వెళ్లేవారు ఇండ్లలో దొంగలు పడి వస్తువులను ధనాన్ని దోచుకుపోతున్నారని కొంతమంది అద్దెలకు ఇవ్వడం మూలాన ఎవరో క్రొత్త కొత్తవారు వస్తున్నారని కొందరు ఇల్లు తాకట్టు పెట్టడం అమ్మడం మూలాన ఎవరెవరు వస్తున్నారని అర్థం కావడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ కూడా చేయలేదని సమస్యలకు నరేంద్ర కుమార్ ముందు ఏకరువు పెట్టారు. వారి సమస్యలను సావదీనముగా విని ముందుగా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని లైట్లు ఏర్పాటు చేస్తామని మిగిలిన అన్ని సమస్యలను మన తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రభుత్వం 50 రోజులలో అధికారంలోకి వస్తుందని అప్పుడు అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నన్ను అసెంబ్లీకి, పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్ మీ ఆశీస్సులు అందించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, నిడుబ్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా శనివారం ఉదయం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం ఫిరంగిపురం మండలం రేపూడి వ్యవసాయ మార్కెట్ గిడ్డంగుల వద్ద ఉంచిన వీవీప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గుంటూరు ఆర్డీఓ కార్యాలయం గోడౌన్ వద్ద ఉన్న ఇవియం ల పరిశీలనలో డిఆర్ఓ పెద్ది రోజా, గుంటూరు ఆర్డీవో శ్రీకర్, ఇవియం ల నోడల్ అధికారి వేణుగోపాల్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కే. రవీంద్రా రెడ్డి, టిడిపి పార్టీ నుండి ఎన్.ఓంకార్, బిఎస్పి పార్టీ నుండి సిహెచ్ వాసు, వైయస్ఆర్ సిపి నుండి ఎ.జోసెఫ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి బి.సునీల్, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు ఆదినారాయణ మూర్తి, రేపూడి వ్యవసాయ మార్కెట్ గిడ్డంగుల వద్ద ఉంచిన వీవీప్యాట్ల పరిశీలనలో ఆర్డీఓ పి.శ్రీకర్, ఫిరంగిపురం తహశీల్దార్ జి.రాఘవేంద్ర రావు, సిపియం పార్టీ నుండి వెంకటేశ్వర్లు, టీడీపి పార్టీ నుండి ఎం.చిన్న నరసింహారావు, బిజెపి పార్టీ నుండి చంద్ర శేఖర్ రావు, వైయస్ఆర్ సిపి పార్టీ నుండి సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా విభాగాలను సందర్శించిన కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 23, మేజర్ న్యూస్ :** ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే క్రమంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్ డిల్లీరావు శనివారం సందర్శించారు. జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్, గ్రీవెన్సుల పరిష్కార కమిటీ తదితర విభాగాల అధికారులు, సిబ్బం దితో మాట్లాడారు. నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో అవగాహనతో అప్రమత్తతతో, నిబద్ధతతో పనిచేయడం ద్వారా ఎన్నికలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములు కావొచ్చని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.

## భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తి దాయకం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్వతంత్ర సంగ్రామ చరిత్ర లో భగత్ సింగ్ ది ప్రతేక స్థానం అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అతి చిన్న వయస్సులోనే రాజీలేని పోరాటం నడిపిన చరిత్ర భగత్ సింగ్ స్వతం అని ఐసిఐయు జాయింట్ సెక్రటరీ టి. చంద్రపాల్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్బంగా ఐసిఈయు ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమం లో పలువురు యూనియన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఉరి తాళ్లనే ఉయ్యాల గా భావించి, 'ఇంకిలాబ్ జిందాబాద్' అని నినదిస్తూ దేశం కోసం అమరులు అయిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల త్యాగనిరతిని భారతదేశం ఎప్పటికి మరువదు అని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ అన్నారు. ఈ సందర్బంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల దండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జె. సుధాకర్,జి. కిషోర్ కుమార్, టి.చంద్రపాల్, వై.స్వామినాధ్, బి.హెచ్.మాధుర్, కె.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివా 'ఐబి గ్రాడ్యుయేషన్' డే వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తొలి ఐబి పాఠశాల వివాలో అంతర్జాతీయ స్థాయి ఐబి (ఇంటర్నేషనల్ బాకలారియేట్) విద్యావిధానంలో ప్రీ ప్రైమరి విద్యను ముగించుకుని ప్రైమరి విద్యకు, ప్రైమరి విద్యను ముగించుకొని మిడిల్ స్కూలు ప్రవేశం పొందుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేడ్ 1, గ్రేడ్ 6 తరగతులకు ప్రవేశించనున్న విద్యార్థులను అభినందిస్తూ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, చదువులో గొప్పగా రాణించాలంటే వి ద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు, క్రమశి క్షణ తో వివా అందించు విద్య వారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలు స్తుం దని తెలిపారు. చదువుతో పాటు ఇతర అంశాలకూ ప్రాధాన్యతనిస్తూ. ఒత్తిడి లేని అత్యుత్తమ విద్యను వివా అందిస్తుందని అన్నారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి, విషయ పరిజ్ఞానం. ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్‌లెర్నింగ్ వంటి నైపుణ్యాలను ఐబి విద్యావిధానం అలవరుస్తుందని వివరించారు. వేడుకలో భాగంగా చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమములో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్.రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఐబి ప్రోగ్రాం సంధానకర్త కె.మాధవి, జూనియర్ క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పోరాటయోధుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే కొండంత అండ అని, పార్టీ విజయంలో కార్యకర్తల కృషిని , త్యాగాన్ని గుండెల్లో దాచుకుంటానని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మూడవ జాబితాలో గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన నేప ధ్యంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆయనను దుస్సాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ విజయంలో భాగస్వాముల్తైన ప్రతీ కార్యకర్తకు మంచి భవిష్య త్తు ఉండేలా తాను స్వయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు లభించిందని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో కొన్నాళ్లుగా పేరుకుపోయిన సమ స్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరి స్తామన్నారు. ముఖ్యంగా కేంద్ర నిధులతో ప్రతీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం కోసం పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపిస్తామన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో అందరూ సమిష్టిగా కృషి చేసి వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయాల్సిన అవసరం ఉందని పెమ్మసాని అన్నారు. జిల్లా జనసేన అధికా ర ప్రతినిధి ఆళ్ల హరి మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ రాజకీయ అరంగేట్రం లోనే సంచలనాలకు కేంద్ర బిందువుగా మారారన్నారు. పెమ్మసాని తొలి అడుగు నవశాఖానికి నాంది అంటూ ప్రజల హృదయాలకు దగ్గరయ్యాడని కొనియాడారు. పెమ్మసాని లాంటి విద్యావంతులు పార్లమెంటు కు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెమ్మసాని గెలుపు కోసం జనసేన క్షేత్రస్థాయిలో అత్యంత బలంగా కృషి చేస్తుందని ఆళ్ల హరి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ ఆర్ అంభేద్కర్ ప్రసంగాల పుస్తకాన్ని పెమ్మసానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్ కుమార్ , రాష్ట్ర రెల్లి యువత నాయకుడు సోమి ఉదయ్ కుమార్ ,మైనారిటీ నేత సయ్యద్ షర్ఫుద్దీన్ అందించారు. కార్యక్రమంలో షేక్ నాజర్ వలి , నందూరి స్వామి , అలా కాసులు ,స్టూడియో బాలాజీ , గడ్డం రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై భౌతిక దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : జర్నలిస్టులపై భౌతిక దాడులు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తాడి బోయిన నాగేశ్వరరావు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతినీ పురస్కరించుకొని జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఏపీయూడబ్ల్యూజే సంయుక్తంగా పిలుపునిచ్చాయి. ఈ మేరకు శనివారం మంగళగిరి నగరంలోని ఐపిఎల్ ప్రెస్ క్లబ్ నందు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భగత్ సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తాడి బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, జర్నలి స్టుల వేతనాల కోసం వేజ్ బోర్డు ను ఏర్పాటు వేయాలన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కరించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జొన్నా రాజేష్, మంగళగిరి నాయ కులు జొన్న వెంకటేష్, బత్తుల సాంబ శివరావు (సాంబ), షేక్ సుభాని, ఎం మస్తాన్ రావు, జర్నలి స్టులు సాయిచంద్, శ్రీకాంత్ తదితరు లు పాల్గొన్నారు.

# తెదేపా గెలుపే నా అభిమతం -మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్ న్యూస్: రావణ కాష్టంలా ఉన్న రాష్ట్రంలో తెదేపా గెలుపు ఎంతో అవసరం అని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని తెదేపా గెలవడమే నా అభి మతం అని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మా లపాటి శ్రీధర్ అన్నారు. శనివారం గుంటూరులోని తన నివాసంలో పార్టీ నాయకులతో ఆయన మాట్లా డుతూ కొన్ని పత్రికలు, కొంతమంది సామాజిక మాధ్యమాలలో కావాలని తప్పుడు కథనాలతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలోనే తెలిపానని చంద్రబాబు నిర్ణయాన్ని శిరసా వహిస్తానని గుర్తు చేశారు. ఇప్పటికీ చంద్రబాబు ఆశీస్సులతోనే తను నడుచుకుంటానని అందులో ఎటు వంటి సందేహం లేదన్నారు. పెదకూరపాడు నియో జకవర్గం లోని తెదేపా నేతలు కూడా రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భాష్యం ప్రవీణ్ గెలుపే లక్ష్యంగా పనిచే యాలన్నారు. గత ఐదే ళ్లలో పడిన కష్టాల ను నష్టా లను గుర్తుకు తెచ్చు కొని కసిగా పనిచే యాలన్నారు. ఈ సమయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా మరోసారి తప్పు జరిగి వైకాపా అధికా రంలోకి వస్తే దానికి మనమే బాధ్యులు అవుతా మన్నారు. ఆ తర్వాత జరిగే ప్రజల కష్టనష్టాలను ఎవరు తీర్చలేరని కనుక రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి ని చేయాలని అందుకోసం అందరూ కృషి చేయాలని తెలిపారు.

# వైఎస్సార్సీపీలో చేరిన పెదకూరపాడు టీడీపీ కార్యకర్తలు

## -కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన టీడీపీ షేక్ రియాజ్, సయ్యద్ నాగుల్, షరీఫ్, కాశిమ్ షరీఫ్, పఠాన్ గాలి సైదా తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని ఎవరికి ఏ అవసరమొచ్చినా తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.

# నన్ను గెలిపించండి.. మీ సేవకుడుగా ఉంటా



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మండల పరిధిలోని గారపాడు గ్రామంలో టిడిపి %ఽ% జనసేన %ఽ% బిజెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గడపగడపకి విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల ఆదరణ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాల కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఘనవిజయాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి రానున్న ఐదు సంవత్సరాలు మీ సేవకుడిగా మీ గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తానన్నారు. పెద్దకూరపాడు తెదేపా సీటును అఖండ మెజారిటీతో గెలిపించుకొని చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో వైకాపా కొనసాగిస్తున్న అవినీతి అరాచక రాక్షస పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని తమ ఓటుతో వైకాపా పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల తెదేపా అభ్యర్థి యరపతినేని



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విజయవాడ లోని ఏ కన్వెన్షన్ లో శనివారం జరిగిన రాష్ట్రస్థాయి “ప్రజాగళం – ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్ షాప్” సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ గని, నరసరావుపేట పార్లమెంట్, గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితుల గురించి, ఎన్నికల వ్యూహరచన గురించి యరపతినేని లోకేష్ వివరించారు.

# దివ్యాంగుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలి



జగ్గయ్యపేట మేజర్ న్యూస్: దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జగ్గయ్యపేట నియోజకవర్గంవారి ఆధ్వర్యంలో దివ్యాంగులు శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ టిటిడి బోర్డు డైరెక్టర్ సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలా భానుని కలిసి వారి యొక్క డిమాండ్ల ను ఉదయభాను ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మేనిఫెస్టో పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా విమల భాను మాట్లాడుతూ మీకు న్యాయమైన కోర్కెలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఉదయభాను కు తెలియజేస్తానని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు



జగ్గయ్యపేట మండలం, మార్చి 23, మేజర్ న్యూస్: గుండబోయిన పాలెం గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి టిడిపిలో చేరారు. గుండెబోయిన పాలెం గ్రామానికి చెందిన పరిటాల చిన్న నరసింహారావు,గొళ్ళ నరేంద్ర,జంగాల శ్రీను, జంగాల శ్రీను (అప్పయ్య),అంగడాల గోపయ్య, వల్లం కొండ సోమయ్య,జంగాల నవీన్,వల్లం కొండ కోటయ్య,బాదినేని శ్రీనివాస రావు, షేక్ ఇబ్రహీం,మాచర్ల గోపి లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తాతయ్య పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్ చెబుతున్న అబద్దాలు నమ్మలేక వైసిపి నుంచి భారీ స్థాయిలో వలసలు కొనసాగుతున్నాయని,అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు యువత,వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి కూటమి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి రథోత్సవం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవములు సందర్భంగా ఐదోరోజు శనివారం స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. విష్వక్సేన ఆరాధన, సామూహిక, విష్ణు, లలితా సహస్రనామ హనుమాన్ చాలీసా పారాయణములు నిర్వహించారు. భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ శ్రీ బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల నిర్వహణలో 500 మంది సువాసినీలు పూజ వేదపండితుల ఆధ్వర్యంలో చండీహోమాలు జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తులకు నగరోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, బాణాసంచా వెలుగులు, కోలాట, చక్క భజనలు, విద్యుత్ ద్వీపకాంతుల నడుమ నగరంలోని ప్రధాన వీధులలో నగరోత్సవం జరిగింది. నగరోత్సవం దారి పొడవున భక్తులు వారులతో, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన బ్రహ్మోత్సవముల సభకు ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య అధ్యక్షత వహించారు. విశ్వగురు పీఠాధిపతులు విశ్వయోగి విశ్వంజి మహరాజ్ భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. సభలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.జి. శంకర్, విజ్ఞాన్ విద్యాసంస్థలు అధినేత లావు రత్తయ్య, టి.డి.పి. నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య, బి.జె.పి. నాయకులు యడ్లపాటి స్వరూపరాణి, కార్పొరేటర్ మానం పద్మశ్రీ సాహితీవేత్తలు నిష్ఠల సుబ్రహ్మణ్యశాస్త్రి, నోరి నారాయణమూర్తి, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, కంచిపీఠ ప్రతినిధి కంభంపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవముల విశిష్టతను తెలిపారు. సాహితీవేత్త డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు రచించిన అపురూప కథలు పుస్తకావిష్కరణ జరిగింది.

# పాటిబండ్లలో వైకాపాకి ఏదురు దెబ్బ

పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మండలం, పాటిబండ్ల గ్రామానికి చెందిన ఎరువా బలరెడ్డి, సయ్యద్ సుభాని, ముత్యాల బాల, గారి ఆధ్వర్యంలో ఈరోజు 42 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెదకూరపాడు తెదేపా జనసేన భాజపా ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ వారికి తెదేపా కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. భాష్యం ప్రవీణ్ అనే నేను తెలుగుదేశం %�డ% జనసేన %�డ% బిజెపి పార్టీ బలపరిచిన ఉమ్మడి పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా నిలబడ్డాను అని అన్నారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి నన్ను మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గ్రామ వాస్తవ్యులందరినీ ముస్లిం సోదరి, సోదరీమణులందరికీ మరియు బీసీ సోదరులకి, ఎస్సీ సోదరులకి ఆశీర్వదించవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ రోజు భారీగా ఈ గ్రామ



ంలో ముస్లిం సోదరులు వచ్చి తెలుగుదేశం పార్టీ లోకి చేరడం చాలా శుభ సూచికంగా నేను భావిస్తున్నాను, చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన పార్టీ అని అన్నారు. ముస్లిం సోదరులందరికీ ఎంతో డెవలప్మెంట్ చేసిన పార్టీ, ఒక లాల్ జానీ భాష ని గానీ, షరీఫ్ ని గాని అలా ఎంతోమందిని నాయకుల్ని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఒక అబ్దుల్ కలాం ని రాష్ట్రపతి చేయడంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందన్న సంగతి మీ అందరికి తెలుసు అని అన్నారు. బీసీ సోదరులను గాని ఎస్సీ సోదరులను గాని అలాగే డెవలప్మెంట్ చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న ఎన్టీఆర్ ఎంతోమంది నాయకు లను తయారు చేశారని అన్నారు. రాబోయే మే 13 తారీఖున ఎన్నికలు రాబోతున్నాయి ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి అంటే గ్రామ కమిటీ వారు, మరియు బూత్ కమిటీ వారు, ఈ 50 రోజులు ఎంతో కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు. బూత్ సభ్యులందరికీ ఒక విన్నపము పార్టీ శంఖారావం అనే డోర్ టు డోర్ కార్యక్రమం కాల్ ఫర్ చేసింది. ఆ కార్యక్రమాన్ని తూచా తప్పకుండా అందరూ పాటించాలి మరియు గడపగడపకు తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించీ వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నృసింహుని ఆలయ ప్రాంతంలో ఇష్టా రాజ్యాంగ ఆసీలు దోపిడీ




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయ ప్రాంతంలో ఆశీలు దారుల దోపిడీ ఇష్టారాజ్యంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయ అధికారుల నిబంధనలకు వ్యతిరేకంగా తమకు ఇష్టం వచ్చిన రీతిలో ఆసీలు పాఠశాలలు సొమ్ము దోచుకుంటున్నారంటున్నారు. మంగళగిరి లో తిరునాళ్ల కు వివిధ రకాల షాపులు పెట్టుకుంటున్న వారిపై వారి దోపిడీ అంతా ఇంతా కాదు. బయటనుంచి వచ్చిన వారిపై అయితే నిలువు దోపిడి చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నా యి. చేతి పీకల వారిపై 200 రూపాయలు ,బల్ల వేస్తే 500 రూపాయలు, చెరుకు వారికి 1000 రూపాయలు,ఇలా ఒకటి ఏంటి ఇష్టరా జ్యంగా దొరికిన వాడి దగ్గర దొరికినట్లు ఆసీలు దారులు దోచుకుంటున్నారని విమ ర్శలు విని పిస్తున్నాయి. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదురు ఆశీలు దారులు, సామాన్యులపై జులుం ప్రదర్శించడంతో పాటు, ఎక్కడి నుంచో బతకడానికి వచ్చిన వారిపై దురుసుగా ప్రవర్తించడం కాకుండా వారు రోడ్డు పై పెట్టినటువంటి షాపు తీసివేయండి అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. రోజుకు 50రూ, పండగరోజులు 200 చెల్లించాలి అంటూ ఆసీలుదారుల డిమాండ్ చేస్తున్నా రు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళగిరి శ్రీ లక్ష్మీనృసింహుని ఆలయ క్షేత్ర ప్రాంతంలో కొందరు వ్యాపారులు చిన్న చిన్న కొట్లు ,షాపులు పెట్టుకోవ టం గత కొన్నేళ్లుగా రివాజుగా వస్తున్నది. ఆలయ అధికారులు, దీనికి సంబంధించి చిన్న చిన్న షాపు లు వారి వద్ద పన్నులు వసూలు చేసుకొనటానికి పాటలు పెట్టడం రివాజుగా వస్తున్నది. అయితే ఈ పాటలు పాడుకున్న ఆశీలు దారులు నిబంధనలు వ్యతిరేకంగా అదనంగా షాపులు వారి వద్ద సొమ్ము బెదిరించి వసూలు చేసుకొనటం వివాదాస్పదంగా మారింది.

**మద్యం మత్తులో బెదిరింపులు..,?**

మంగళగిరి తిరుణాల జరుగుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు వచ్చి చిన్న చిన్న షాపులు పెట్టుకొని అమ్మకాలు చేసుకుంటున్నారు. తాజాగా మద్యం మత్తులో ఆసీలు దారుల భేదిరింపులు చేస్తున్నారంటూ ఒక బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా మరోపక్క ఆశీలు కట్టనక్కర్లేదు అంటూ ప్రగల్బాలు పలికే నాయకులు కూడా లేకపోలేదు.

**సామాన్యులపై ఎంతటి చిత్తశుద్దో..,?**

ఎవరు ఎలా పోతే మాకెందుకు మా పని మాదే అంటూ రానున్న కాలానికి సైతం ఆసీలు వసూలు పాట మాదే అంటున్నారు. ఏది ఏమైనా పట్టి పట్టనట్లు నగరపాలక సంస్థ అధికారులు ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజల విమర్శగా ఉంది. ప్రసిద్ధిగాంచిన నరసింహుని ఆలయ క్షేత్ర ప్రాంతంలో ఆశీస్సులు దారుల దోపిడి బెదిరింపులు అరికట్టాలని పట్టణ ప్రజలు భక్తులు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణోత్సవం ప్రారంభం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక పాతగుంటూరు సుద్దపల్లి డొంక శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల 26వ కళ్యాణ బ్రహ్మోత్సవ ములు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహ వచనం, అంకురారోపణ, తులసీపూజ, గోపూజ, సువాసినీ పూజ, మల్లిఖార్జన స్వామి మూలవిరాట్‌కు మహ న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, శ్రీకృష్ణుని మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ జరిగాయి. లక్ష్మీతిరు



తమ్మ గోపయ్య స్వాముల మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. జల బిందెల ఊరేగింపు, మంగళ స్నానములు, సామూహిక లలితా పారాయణం, కుంకుమార్చనలు జరిగాయి. రాత్రి శ్రీమంజునాథ క్షేత్రం ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్యప్రదర్శన ప్రేక్షకులు ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని ఆలయ కమిటి అధ్యక్షులు తలారి రాము, పొదిలి మహేష్, కుర్రా పున్నారావు, దానబోయిన కోటేశ్వరరావు, బిచ్చాల కృష్ణ, చిన్నబోయిన వెంకటేశ్వరరావు (గోపాల కృష్ణ), కడియాల శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

## విజయలక్ష్మీ అమ్మవారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట విజయలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా శనివారం విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, వేదపండితల ఆధ్వర్యంలో విజయలక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

# మత విశ్వాసానికి ముస్లింలు ప్రతీక



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సమయ పాలన, మత విశ్వాసానికి ముస్లిం సోదరులు పెట్టింది పేరు అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని స్థానిక లాలాపేటలో గల ఎక్బాల్ మసీదులో శనివారం జరిగిన ఉపవాస విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రవక్త ఆదేశానుసారం ముస్లిం సోదరులు ప్రతిష్టాత్మకంగా నెలపాటు పాటించే కఠోర ఉపవాస దీక్షలలో భాగంగా 12వ రోజు జరిగిన రోజా విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగా మసీదులో ప్రత్యేక పూజలు, నమాజ్ కార్యక్రమాల్లో పెమ్మసాని పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పెమ్మసాని. గుంటూరులోని స్థానిక ఎల్బీ మార్కెట్ (మాయా బజార్) లో శనివారం జరిగిన ఇఫ్తార్ విందులో డా. పెమ్మసాని పాల్గొన్నారు. సుమారు 500 మంది ముస్లిం సోదరులు పాల్గొనగా పెమ్మసాని ఈ విందులో వడ్డన చేశారు. ఈ కార్యక్రమాల్లో పెమ్మసానితో పాటు గుంటూరు తూర్పు నియజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అహ్మద్, టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ తదితర ముస్లిం సోదరులు పాల్గోన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని తారకరామ నగర్లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలోనూ గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్, నగర టీడీపీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబువి గ్యారెంటీలు కాదు ..గారడీలు



వినుకొండ మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు అంటే గారడీలు మాత్రమే గుర్తొస్తాయని.. ఆయన గ్యారంటీలను ప్రజలు విశ్వసించరని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని రెండవ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నేడు నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి దెబ్బకు కిందపడి కదలలేని సైకిల్ని లేపేందుకు చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ ని నరేంద్ర మోడీని కూడా సాయం అడిగారని.. కింద పడ్డ సైకిల్ లేపటం వాళ్ళ వల్ల కూడా కాలేదని అన్నారు. నిండు సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బొకే ఇవ్వటం చేతగాని చంద్రబాబు ఏదో చేస్తాననని అబద్దాలు చెప్తున్నారు, చంద్రబాబు చెప్పే అబద్ధాలు ప్రజలు ఎవరూ నమ్మరని చెప్పారు. చంద్రబాబు టీడీపీని బ్రతికించుకునేందుకు, జగనన్న ని ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేక సిపిఐ, సిపిఎం, లోకసత్తా, కాంగ్రెస్, బీజేపీలతో పాటు రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కలిసి వస్తున్నారని ఆరోపించారు. ఎంత మంది కలిసి వచ్చినా ఎన్ని పార్టీలు వచ్చినా వైసీపీ ని ఏమి చేయలేరని బొల్లా స్పష్టం చేశారు. బీజేపీ మత తత్వ పార్టీ అని విమర్శించింది నువ్వే కదా బాబు అని బొల్లా బ్రహ్మనాయుడు ప్రశ్నించారు. సీఎం సీటు కోసం ఎన్ని అబద్దాలు అయినా చెప్పే చంద్రబాబు కి విలువలు లేవన్నారు. గత ఎన్నికల్లో వినుకొండ ప్రజలు 29 వేల ఓట్ల తో గెలిపించారని, ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చేశానన్నారు. ఘాట్ రోడ్డు, ఎన్ ఎస్ పి రోడ్డు, స్టేడియం, తాగునీటి పైపులై ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సమస్యల పట్ల అంకితభావం తో పనిచేసానని స్పష్టం చేశారు. వీధి కొక రౌడీ కావాలో రక్షకుడి పరిపాలన కావాలో అలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. అన్ని ప్రాంతాలు అన్ని కుటుంబాలకి లబ్ది చేకూర్చిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల చేయి పట్టుకొని నడిపించేది జగనన్న ప్రభుత్వం అన్నారు... గత ఇదేళ్ల పాలన నచ్చితే ఓటు వేసి మళ్ళీ అవకాశం ఇవ్వండి... నియోజకవర్గంను మరింతగా అభివృద్ధి చేసే అవకా శం ఇవ్వండి అని ప్రజల్ని కోరారు. .మహిళలు వృద్ధులు సంక్షేమ పథకాలను పొందే ప్రతి ఒక్కరు తమకు జరిగిన లబ్ధి గుర్తించి మరోసారి ఆదరిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాజ శ్యామల యాగంలో పాల్గొన్న జీవి ఆంజనేయులు

వినుకొండ మేజర్ న్యూస్: పట్టణ శివారులోని విఠం రాజు పల్లిలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వినుకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జీవి.ఆంజనేయులు నిర్వహించిన రాజ శ్యామల యాగంలో పాల్గొన్న జీవి ఆంజనేయులు సతీమణి లీలావతి.

# నన్ను ఓడించేందుకు జగన్ రూ.300 కోట్లు పంపారు



మంగళగిరి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ గంజాయి, ఇసుక, మద్యం ద్వారా వేలకోట్లు సంపాదిస్తున్నారు,నన్ను మంగళగిరిలో ఓడించే దుకు రూ.300 కోట్లు పంపించారు, ప్రజలు అప్రమత్తంగా ఉండి వైసిపి కుట్రలను తిప్పికొట్టాలి, మాయమాటలకు మోసపోవద్దని లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట, ప్రాతూరు చర్చిసెంటర్, మెల్లెంపూడి మసీదు వద్ద నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడు తూ... టిడిపి ప్రభుత్వం వస్తే పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని వైసిపి పేటిఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు, రాబోయే ప్రజాప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ తో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందజేస్తామని యువనేత నారా లోకేష్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పెన్షన్ మొదట ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్. 2014కు ముందు రూ.200 ఉన్న పెన్షన్ ను చంద్రబాబునాయుడు రూ.2వేలు చేశారు. అన్న క్యాంటీన్లు, పసుపు కుంకుమ, పెళ్లికానుకలు, చంద్రన్న బీమా వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన మాపై తప్పుడు ప్రచారానికి దిగుతున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా నేను మంగళగిరిలో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. తాడేపల్లిలో ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేశాం. వాటర్ ట్యాంకర్ అందుబాటులో ఉంచాం. తోపుడు బండ్లు, కుట్టుమిషన్లు అందించాం. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికంటే మరింత మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందజేస్తార్తాం. మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ అంశం కోర్టు పరిధిలో ఉంది. పన్నుల భారంతో పేదలు సతమతమవుతున్నారు. దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. గత టీడీపీ ప్రభుత్వంలో కాలేజీలకే ఫీజురీయింబర్స్ మెంట్ నిధులు చెల్లించాం. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత బకాయిలతో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందని పరిస్థితి. పాత ఫీ రీఎంబర్స్ మెంట్ విధానం తీసుకువస్తాం, విద్యార్థులకు వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసి సర్టిఫికెట్లు అందేలా చూస్తాం.పేదలకు విద్యను దూరం చేసే ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనం జీవో 117ను రద్దు చేస్తాం. ప్రాతూరు వాసులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. స్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ప్రహరీగోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్పోరేషన్ వల్ల పెరిగిన పన్నుల భారం తగ్గించాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారుః.

# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం




తాడికొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ఏపీ గురుకుల విద్యాలయాల్లో 2024 – 25 సంవత్సరానికి గాను 5 తరగతిలోని అన్ని సీట్లలో (ప్రతి పాఠశాలలో 80 చొప్పున), 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష దరఖాస్తు ప్రకటన వెలువడింది. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 25వ తేదీ అన్ని జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తాడికొండ ఏపీ.ఆర్.ఎస్ ప్రిన్సిపల్ జోగారావు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తులను మార్చి 1 తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు %ఫ్ట్రజూం//ఖజూతీం.ఖజూఎటం౦.అఅ% వెబ్సైట్ ద్వారా మాత్రమే సమర్పించవలెనని తెలిపారు. మైనారిటీ పాఠశాలల్లో చేరగోరు విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం కల్పించబడునని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల సమస్యల పరిష్కారానికై ఫోన్ నెంబర్లు 9391005515, 9391005813, 9391005812.

# ప్రత్తిపాడు రెబల్ అభ్యర్థిగా అన్నవరపు కిషోర్



గుంటూరు, మేజర్ న్యూస్ : డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న ప్రేమ, అభిమానంతో ఆయన మరణించిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పెట్టిన వైయస్సార్సీపి పార్టీకి ఆకర్షితులై గతంలో జరిగిన ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట నడిచి కష్టపడ్డామని పార్టీని అధికారంలో తీసుకు రావాలని నా వంతు కృషి చేశానని అయితే ఇప్పటివరకు పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం ఎమ్మెల్యే అభ్యర్థిగా చీటీ ఇవ్వటంతో తప్పనిసరి పరిస్థితుల్లో పత్తిపాడు రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు మాల మహానాడు అధ్యక్షులు అన్నవరపు కిషోర్ తెలిపారు. గుంటూరులోని మాల మహానాడు కేంద్రకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత మమ్మల్ని విస్మరించడం జరిగిందని పార్టీ ఊహించినట్టు వారు కట్టబెట్టిన ఎస్సి పదవులు అనుభవిస్తున్న నాయకుల వెంట వారి వారి సామాజిక వర్గం అండలేదని కులంలో గుర్తింపు ఉన్నవారికి కట్టబెట్టకుండా పబ్లిసిటీ డిజైనర్ గా వాడుకోవడం విరుద్ధంగా ఉందని అన్నవరపు కిషోర్ విమర్శించారు.

# ఎన్నికల వ్యయ నిర్వహణ పై రిటర్నింగ్ అధికారి రాజకుమారి గణియా సమీక్ష



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం కార్పొరేషన్ కార్యాలయం లో సమీక్ష నిర్వ హించారు.మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములోని వీడియో నిఘా బృందం, వీడియో వీక్షణ బృందం, పోలీసు సిబ్బంది, రిటర్ని ంగ్ అధికారి కార్యాలయం, మంగళగిరి లో సమావేశం ఏర్పాటు చేశారు.. సిబ్బంది చేసే విధులను గూర్చి పలు సూచనలు చేశారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ఎన్నికల ప్రచార నిమిత్తం రిటర్నింగ్ అధికారి వద్ద నుండి కొన్ని అనుమతులు పొందారని, సదరు రాజకీయ పార్టీల ప్రతినిధులు అనుమతి తీసుకున్న ప్రచార కార్యక్రమాన్ని వీడియో నిఘా బృందం, వీడియో పోలీసు సిబ్బంది కలిసి సదరు కార్యక్రమాన్ని వీడి యో రూపంలో తీసి సదరు వీడి యోలను వీడియో వీక్షణ బృందం తో పాటు అసిస్టెంట్ వ్యయ పరిశీలకునికి ఎన్నికల వ్యయం నమోదు కొరకు సమర్పించ వలెనని తెలిపారు. ఎన్నికల విధుల ను నిష్పక్షపాతంగా చేయాలని, ఎవరు ఎటువంటి అలసత్వం ,నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు సూచించారు.